RNI TEL TEL 2024/89323.

# జన సంఘర్షణ

మా లక్ష్యం సామాన్యుని పక్షం

తెలుగు దినపత్రిక

| నిజామాబాద్ | సంపుటి : 03 | సంచిక : 155 | జులై 06 సోమవారం 2026 | ఎడిటర్ : రాచమల్లు మాధవి | పేజీలు 08 | వెల : రూ. 6.00 |
|---|---|---|---|---|---|---|
| Nizamabad | Vol: 03 | Vol: 155 | July 06 Monday2026 | Editor : rachamallu madhavi | Pages 08 | Cost: Rs 6.00 |

పట్టాలు దాటుతున్న వారిని ఢీకొట్టిన రైలు 2

## ఫేజ్-2 విస్తరణ పనులను
# వేగవంతం చేయాలి

### తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ జనసంఘర్షణ**

హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టు ఫేజ్-1 టేకోవర్ (స్వాధీనం) ప్రక్రియను ముగించి, ఫేజ్-2 విస్తరణ పనులను వేగవంతం చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు కేంద్ర గృహ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్‌కు ఆదివారం ఆయన ఒక అధికారిక లేఖ రాశారు. మెట్రో మొదటి దశ విలువను లెక్కించడంతో పాటు, రెండో దశకు సంబంధించిన ఆర్థిక నమూనాను పరిశీలించే బాధ్యతలను తక్షణమే 'ఎస్బీఐ క్యాపిటల్ మార్కెట్స్' కు అప్పగించాలని లేఖలో విజ్ఞప్తి చేశారు. జాప్యం వల్ల పెరుగుతున్న ప్రాజెక్టు వ్యయం మెట్రో ఫేజ్-1 స్వాధీన ప్రక్రియ ఆలస్యం కావడం పట్ల సీఎం రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. సుదీర్ఘ కాలంగా ఈ ప్రక్రియ సాగుతుండటం వల్ల ప్రాజెక్టు రోజువారీ నిర్వహణలో సవాళ్లు, అనిశ్చితి ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. "ఈ ఆలస్యం కారణంగా ఫేజ్-2 డీపీఆర్ ఆమోదం, నిధుల సమీకరణ ప్రక్రియ మందగిస్తోంది. కాలయాపన వల్ల భవిష్యత్తులో రెండో దశ నిర్మాణ వ్యయం భారీగా పెరిగే ప్రమాదం ఉంది" అని సీఎం లేఖలో స్పష్టం చేశారు.



**ఢిల్లీ సమావేశ నిర్ణయాలను గుర్తు చేసిన సీఎం**

గత జూన్ 24న ఢిల్లీలో కేంద్ర మంత్రులు మనోహర్ లాల్, అశ్విని వైష్ణవ్, కిషన్ రెడ్డిల సమక్షంలో జరిగిన కీలక సమావేశాన్ని ముఖ్యమంత్రి

➤ మిగతా 2వ పేజీలో..

# జనసేనలోకి పలువురు ప్రముఖులు



**అమరావతి జనసంఘర్షణ**

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో అధికార జనసేన పార్టీలోకి మరో భారీ చేరికల పర్వానికి తెరలేవబోతున్నట్లు పొలిటికల్ సర్కిల్స్‌లో గట్టిగా వినిపిస్తోంది. జనసేన పార్టీలో చేరిన మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి, ఉమ్మడి ప్రకాశం జిల్లాలో తన రాజకీయ పట్టును నిరూపించుకోవడంతో పాటు పార్టీ అధిష్టానం వద్ద తన పరపతిని మరింత పెంచుకునేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందులో భాగంగానే ప్రకాశం జిల్లాకు చెందిన పలువురు సీనియర్ నాయకులను జనసేన వైపు తిప్పే బాధ్యతను ఆయన భుజాన వేసుకున్నట్లు తెలుస్తోంది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ మంత్రులు మానుగుంట మహీధర్ రెడ్డి, శిద్దా రాఘవరావులతో పాటు మాజీ ఎమ్మెల్యేలు మద్దిశెట్టి వేణుగోపాల్, ఆమంచి

➤ మిగతా 2వ పేజీలో..

# ఈ 20 పెట్రోల్‌పై క్లారిటీ

### కేంద్ర ఇంధన మంత్రిత్వ శాఖ

**న్యూఢిల్లీ జనసంఘర్షణ**

భారతదేశం ఆఫర్ చేసిన ఙు20 పెట్రోల్ (20 శాతం ఇథనాల్ కలిపిన ఇంధనం) సరఫరాను పొరుగుదేశమైన భూటాన్ తిరస్కరించిందంటూ గత కొన్ని రోజులుగా సోషల్ మీడియా మరియు పలు అంతర్జాతీయ మాధ్యమాల్లో వస్తున్న వార్తలపై కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. ఈ ప్రచారంలో ఎలాంటి నిజం లేదని, అవన్నీ పూర్తిగా కల్పిత వార్తలని కేంద్రం స్పష్టం చేసింది. భారత ప్రభుత్వ ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు భూటాన్‌కు అలాంటి ఎలాంటి ఆఫర్ లేదా ప్రతిపాదన చేయలేదని




కేంద్ర ఇంధన మంత్రిత్వ శాఖ అధికారికంగా ప్రకటించింది.

➤ మిగతా 2వ పేజీలో..

# తీవ్ర వాయుగుండగా అల్పపీడనం

**విశాఖపట్నం జనసంఘర్షణ**

వాయవ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తీవ్రంగా మారి వాయుగుండంగా రూపాంతరం చెందింది. ప్రస్తుతం ఇది ఉత్తర ఒడిశా -- పశ్చిమ బెంగాల్ తీర ప్రాంతాల్లో స్థిరంగా కొనసాగుతోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఆదివారం తెలిపింది. ఈ వాయుగుండం ఒడిశాలోని బాలాసోర్‌కు 50 కిలోమీటర్లు, చాంద్‌బలి, దిఘూలకు 60 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉందని అధికారులు వెల్లడించారు. రానున్న 24 గంటల్లో తీరం దాటే అవకాశం ఈ వాతావరణ వ్యవస్థ పశ్చిమ-వాయువ్య దిశగా ప్రయాణిస్తూ, రాబోయే 24 గంటల్లో చాంద్‌బలి - దిఘూ మధ్య బాలాసోర్ సమీపంలో తీరాన్ని దాటే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. దీని ప్రభావంతో ఉత్తరాంధ్రలోని కొన్ని ప్రాంతాల్లో



భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. అలాగే, రాష్ట్రంలోని ఇతర జిల్లాల్లో అక్కడక్కడా తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే సూచనలు ఉన్నాయి.

➤ మిగతా 2వ పేజీలో..

# అయతుల్లా అంతిమ యాత్ర ఏడు రోజులు

**టెహ్రాన్ జనసంఘర్షణ**

మధ్యప్రాచ్య దేశమైన ఇరాన్ చరిత్రలోనే అత్యంత కీలకమైన, శతాబ్దపు అతిపెద్ద చారిత్రాత్మక ఘట్టానికి రాజధాని టెహ్రాన్ వేదికైంది. ఇరాన్ మాజీ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ (86) అంత్యక్రియల కార్యక్రమాలు జూలై 4 నుంచి అధికారికంగా ప్రారంభమయ్యాయి. 2026 ఫిబ్రవరి 28న అమెరికా-ఇజ్రాయెల్ సంయుక్తంగా జరిపిన భీకర దాడుల్లో ఆయన మరణించినట్లు నిర్ధారణ అయిన సంగతి తెలిసిందే. యుద్ధ పరిస్థితులు, భద్రతా కారణాల వల్ల సుమారు నాలుగు నెలల పాటు ఆలస్యమైన ఈ అంత్యక్రియలను, ప్రస్తుతం కుదిరిన అంతర్జాతీయ సీజ్‌ఫైర్ (కాల్పుల

➤ మిగతా 2వ పేజీలో..



విరమణ) అనంతరం ఇరాన్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా

➤ మిగతా 2వ పేజీలో..

# కాంగ్రెస్ ప్రభుత్వంలో భయం మొదలైంది: కేటీఆర్

**భూపాలపల్లి జనసంఘర్షణ**

భారత్ రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్) చేపట్టిన కాళేశ్వరం పర్యటన తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర ఉత్కంఠ రేపింది. హైదరాబాద్ నుంచి జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కన్నెపల్లి పంప్‌హౌస్ పరిశీలనకు బయలుదేరిన కేటీఆర్ కాన్వాయ్‌ను పోలీసులు పలుచోట్ల నిలిపివేసేందుకు ప్రయత్నించడంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. సుమారు 40 వాహనాలతో ఉన్న ఈ భారీ కాన్వాయ్‌ను వరంగల్ జిల్లా పెంబర్తి వద్ద, ఆ తర్వాత కాళేశ్వరం వద్ద పోలీసులు అడ్డుకున్నారు. అయితే, పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన బీఆర్ఎస్ శ్రేణులు, బారికేడ్లను తొలగించుకుని కన్నెపల్లి వైపునకు



దూసుకెళ్లారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో భయం మొదలైంది:

➤ మిగతా 2వ పేజీలో..

జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం తెలుగు దినపత్రిక
06 సోమవారం, జులై 2026

# ఫేజ్-2 విస్తరణ పనులను వేగవంతం చేయాలి

**మొదటిపేజీ తరువాయి..** ఈ సందర్భంగా ప్రస్తావించారు. మెట్రో ఫేజ్-1 స్వాధీనం, అధిక వడ్డీ రుణాల రిఫైనాన్సింగ్, అలాగే ఫేజ్-2 విస్తరణకు ఆర్థిక వనరుల సమీకరణపై సమగ్ర అధ్యయనం చేసే బాధ్యతను 'ఎస్బీఐ క్యాప్స్'కు అప్పగించాలని ఆ రోజే ప్రాథమికంగా నిర్ణయించినట్లు గుర్తు చేశారు. నోడల్ అధికారి నియామకం.. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి కూడా లేఖ ఢిల్లీ సమావేశం ముగిసి చాలా రోజులవుతున్నా, ఎస్బీఐ క్యాప్స్‌కు కేంద్రం నుంచి ఇంకా అధికారికంగా బాధ్యతలు బదిలీ కాలేదని, విధివిధానాలు కూడా ఖరారు కాలేదని రేవంత్ రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టు సమన్వయం కోసం తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే పురపాలక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిని నోడల్ అధికారిగా నియమించిందని తెలిపారు. ఢిల్లీ నిర్ణయాలను త్వరితగతిన అమలు చేసి మెట్రో ఫేజ్-2కు మార్గం సుగమం చేయాలని కోరారు. ఇదే అంశంపై కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డికి కూడా సీఎం లేఖ రాశారు. కేంద్ర పట్టణ వ్యవహారాల శాఖతో మాట్లాడి ఈ ప్రక్రియ వేగవంతమయ్యేలా చొరవ చూపాలని కిషన్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.

## ఈ 20 పెట్రోల్‌పై క్లారిటీ

**మొదటిపేజీ తరువాయి...** ఒక దేశానికి ఇంధన ఎగుమతులు చేసేటప్పుడు ఎంతో ముందస్తు ప్రణాళిక, ద్వైపాక్షిక ఒప్పందాలు ఉంటాయని, అసలు చర్చలే జరగనప్పుడు తిరస్కరణ అనే ప్రశ్నే ఉత్పన్నం కాదని తేల్చి చెప్పింది.అధికారిక సమాచారాన్నే నమ్మండి.. తప్పుడు ప్రచారాలపై కేంద్రం హెచ్చరిక భూటాన్‌కు ఋ20 ఇంధనాన్ని ఎగుమతి చేసే ఆలోచన ప్రస్తుతానికి ప్రభుత్వానికి లేదని, ఇలాంటి అంతర్జాతీయ వాణిజ్య విషయాలపై వచ్చే పుకార్లను ప్రజలు మరియు మీడియా సంస్థలు నమ్మవద్దని కేంద్రం సూచించింది. కేవలం కేంద్ర పెట్రోలియం మరియు సహజ వాయువు మంత్రిత్వ శాఖ లేదా భారత ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు విడుదల చేసే అధికారిక ప్రకటనలను మాత్రమే పరిగణనలోకి తీసుకోవాలని స్పష్టం చేసింది. దేశీయంగా ఇథనాల్ బ్లెండింగ్ ప్రోగ్రామ్‌ను విజయవంతంగా అమలు చేస్తున్న తరుణంలో, ఇలాంటి అవాస్తవ ప్రచారాలు గందరగోళానికి గురిచేస్తాయని, తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేసే వారిపై నిఘా ఉంచామని అధికారులు వెల్లడించారు.

## ట్రిపుల్ ఐటి విద్యార్థి ఆత్మహత్య

**హైదరాబాద్, జూలై4 :** గచ్చిబౌలి ట్రిపుల్ ఐటీలో అభిరూప్ (20) అనే విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. ఆరో అంతస్తు నుంచి కిందికి దూకి బలవన్మరణానికి పాల్పడ్డాడు. మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం బయ్యారం గ్రామానికి చెందిన అభిరూప్ ట్రిపుల్ ఐటీ రెండో సంవత్సరం చదువుతున్నాడు. గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నట్లు తెలుస్తోంది. ఓ వైపు చదువు ఒత్తిడి, మరోవైపు అనారోగ్య సమస్యలు ఎక్కువ కావడంతో.. తీవ్ర మనస్తాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడినట్లు సమాచారం. ఆరో అంతస్తు నుంచి దూకడంతో తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయినట్లు అక్కడి వారు చెబుతున్నారు. సమాచారం అందుకున్న గచ్చిబౌలి పోలీసులు సంఘటన స్థలికి చేరుకొని వివరాలు సేకరించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు.

## సత్యసాయి ఆస్పత్రిని సందర్శించిన విజయ్ దేవరకొండ

**ఇక్కడ చిన్నారులకు హృద్రోగ చికిత్సలు చేయడం అభినందనీయం**

**సత్యసాయి స్కూల్ విద్య వల్లనే ఇంతటి వాడినయ్యానని వెల్లడి**

సిద్దిపేట, : జిల్లాలోని కొండపాక సత్యసాయి సంజీవని శిశు హృదయాలయ హాస్పిటల్‌ను సినీ నటుడు విజయ్ దేవరకొండ, మాజీమంత్రి హరీశ్ రావు సందర్శించారు. ఆస్పత్రిలో 500 మంది చిన్నారులకు గుండె ఆపరేషన్లు పూర్తయిన సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా ప్రతి ఏటా 6000 గుండె ఆపరేషన్లు జరుగుతున్నాయని తెలిపారు. ఇక్కడెక్కడి నుంచో పిల్లలు సత్యసాయి ఆస్పత్రికి వచ్చి చికిత్స చేయించుకుంటున్నారన్నారు. ప్రతి మనిషి తనకు చేతనైన సాయం చేయాలని... మనం చేసిన మంచే చివరకు మిగులుతుందని చెప్పుకొచ్చారు. తన ఏడాది జీతాన్ని ఈ దేవాలయానికి విరాళంగా ఇస్తున్నట్లు హరీశ్ ప్రకటించారు. పుట్టిన బిడ్డ గుండెలో రంధ్రం ఉంది, ప్రాణాలు నిలవడం కష్టం అన్న స్థితిలో వారికి ప్రాణాలు పోస్తే.. ఆ చిన్నారి ప్రాణాలతో పాటు వారి తల్లిదండ్రులు ప్రాణాలనూ కాపాడినట్లు అవుతుందన్నారు. ఈ ఆస్పత్రిని రాబోయే రోజుల్లో రీసెర్చ్ సెంటర్‌గా అభివృద్ధి చేస్తామని చైర్మన్ చెప్పారన్నారు. తెలంగాణ నుంచి స్వతహాగా హీరోగా ఎదిగిన వ్యక్తి విజయ్ దేవరకొండ అని.. ఎంత ఎదిగినా ఒదిగి ఉండే స్వభావం ఆయనదని కొనియాడారు. కరోనా సమయంలో వేలాది మందికి సాయం అందించారని

# జనసేనలోకి పలువురు ప్రముఖులు

**మొదటిపేజీ తరువాయి...** కృష్ణమోహన్‌లను జనసేనలోకి తీసుకువచ్చేందుకు బాలినేని తెరవెనుక విస్తృతంగా సంప్రదింపులు జరుపుతున్నట్లు సమాచారం. సీట్ల హామీ, గుర్తింపుపై స్పష్టత రాగానే పవన్ సమక్షంలో కండువాలు ఈ నలుగురు కీలక నేతలు ఇప్పటికే బాలినేని రాయబారంతో జనసేన గూటికి చేరేందుకు సానుకూలత వ్యక్తం చేసినట్లు రాజకీయ వర్గాల టాక్. అయితే, భవిష్యత్తులో రాబోయే ఎన్నికల్లో తమకు లభించే సీట్ల కేటాయింపుపై పక్కా హామీతో పాటు, పార్టీలో తమ సీనియారిటీకి తగ్గ తగిన గుర్తింపు, ప్రాధాన్యతలపై వీరు పూర్తి స్పష్టతను కోరుతున్నట్లు తెలుస్తోంది. ఈ సమీకరణలపై జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నుంచి గ్రీన్ సిగ్నల్ లభించిన వెంటనే.. ఈ మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు అంతా కలిసి అధికారికంగా జనసేన తీర్థం పుచ్చుకోనున్నట్లు భోగట్టా. ఈ భారీ చేరికలు గనుక ఊహించినట్లు జరిగితే ఉమ్మడి ప్రకాశం జిల్లా రాజకీయాల్లో జనసేన తిరుగులేని శక్తిగా మారడమే కాకుండా, విపక్షాలకు కోలుకోలేని దెబ్బ తగలడం ఖాయంగా కనిపిస్తోంది.

# అయతుల్లా అంతిమ యాత్ర ఏడు రోజులు

**మొదటిపేజీ తరువాయి...** 7 రోజుల పాటు నిర్వహిస్తోంది. 1979 ఇస్లామిక్ విప్లవం తర్వాత దేశంలో జరుగుతున్న అతిపెద్ద బహిరంగ కార్యక్రమం ఇదేనని అంతర్జాతీయ మీడియా సంస్థ 'సీఎన్‌బీసీ' పేర్కొంది. నాలుగు నెలల ఆలస్యానికి గల కారణాలు ఇస్లామిక్ సాంప్రదాయాల ప్రకారం మృతదేహాలకు రసాయనాలు పూసే 'ఎంబామింగ్' ప్రక్రియ నిషిద్ధం. దీంతో ఫిబ్రవరి 28న యుద్ధం మొదటి రోజే జరిగిన దాడుల్లో మరణించిన ఖమేనీ మరియు ఆయన కుటుంబ సభ్యుల భౌతికకాయాలను ఇరాన్ అధికారులు ప్రత్యేక రెఫ్రిజిరేటెడ్ కోల్డ్ స్టోరేజీలలో అత్యంత భద్రంగా ఉంచారు. యుద్ధం కొనసాగుతున్నంత కాలం అమెరికా, ఇజ్రాయెల్ నుంచి మరిన్ని వైమానిక దాడుల ముప్పు ఉండటంతో భారీ బహిరంగ సభల నిర్వహణ సాధ్యపడలేదు. ఇరుపక్షాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన తర్వాతే ఈ సార్వజనిక అంతిమ యాత్రకు ఇరాన్ అధికారులు ఏర్పాట్లు చేశారు. బహుళ శవపేటికలతో అంతిమ యాత్ర - ఏడు రోజుల షెడ్యూల్

టెహ్రాన్‌లోని ప్రసిద్ధ గ్రాండ్ మోసల్లా లో జూలై 3, 4 తేదీల్లో ఖమేనీతో పాటు దాడుల్లో మరణించిన ఆయన కుమార్తె, అల్లుడు, మనవరాలు జహ్రా మహమ్మది గోల్‌పాయేగాని మరియు ఇతర టాప్ ఇరాన్ నాయకుల శవపేటికలను ప్రజల సందర్శనార్థం ఉంచారు. ఒకేసారి బహుళ శవపేటికలతో జరుగుతున్న ఈ సమూహ అంత్యక్రియల ప్రయాణం ఇరాన్, ఇరాక్ దేశాల్లోని పలు పవిత్ర నగరాల మీదుగా సాగనుంది.

హాజరైన అంతర్జాతీయ ప్రతినిధులు -- ఉద్రిక్త నినాదాలు

తీవ్రమైన ఎండ వేడి ఉన్నప్పటికీ, ఇరాన్ మాజీ సుప్రీం లీడర్‌కు నివాళులర్పించేందుకు లక్షలాది మంది ప్రజలు వీధుల్లోకి తరలివచ్చారు. ప్రజల కోసం అధికారులు చల్లని పానీయాలు, వాటర్ స్ప్రేలను ఏర్పాటు చేశారు. ప్రజలు ఖమేనీ పోస్టర్లు పట్టుకుని అమెరికా, ఇజ్రాయెల్‌లకు వ్యతిరేకంగా, కక్ష తీర్చుకుంటామంటూ భారీగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమానికి ఇరాన్ మత పెద్దలతో పాటు భారత్ (×అఎఋ), చైనా, రష్యా, పాకిస్తాన్, సౌదీ అరేబియా దేశాలకు చెందిన ఉన్నత స్థాయి విదేశీ దౌత్య ప్రతినిధులు హాజరై నివాళులు అర్పించారు.

ఇరాన్‌లో మారిన రాజకీయ పరిణామాలు

ఖమేనీ మరణం తర్వాత ఆయన కుమారుడు మొజ్తబా ఖమేనీ ఇరాన్ నూతన సుప్రీం లీడర్‌గా బాధ్యతలు స్వీకరించారు. అయితే, ఈ 7 రోజుల అంత్యక్రియల కార్యక్రమాల్లో ఆయన ఎక్కడా నేరుగా కనిపించకపోవడం అంతర్జాతీయంగా ఆయన ఆరోగ్యంపై పలు అనుమానాలకు తావిస్తోంది. మరోవైపు, ఈ చారిత్రాత్మక అంత్యక్రియల పరిణామాలు అంతర్జాతీయ దౌత్యంపై కూడా ప్రభావం చూపాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌తో జరగాల్సిన దౌత్యపరమైన చర్చలను ఒక వారం రోజుల పాటు తాత్కాలికంగా నిలిపివేశారు. ఈ అంత్యక్రియల సభల ద్వారా తమ దేశ అంతర్గత ఐక్యతను, శత్రుదేశాల ముప్పును ఎదుర్కొనే ధీరత్వాన్ని ప్రపంచ దేశాలకు చాటిచెప్పేందుకు ఇరాన్ ప్రస్తుత పాలకులు ప్రయత్నిస్తున్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో భయం మొదలైంది: కేటీఆర్

**మొదటిపేజీ తరువాయి...** కేటీఆర్ ఈ సందర్భంగా కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "మా పర్యటనను అడ్డుకుంటున్నారంటేనే ఈ ప్రభుత్వంలో భయం ఏ స్థాయిలో ఉందో అర్థమవుతోంది. గోదావరి నుంచి లక్షల క్యూసెక్కుల నీరు వృథాగా సముద్రం పాలు అవుతుంటే.. ఎగువన ఉన్న మిడ్ మానేరు, కాళేశ్వరం వంటి కీలక రిజర్వాయర్లలో చుక్క నీరు లేదు. నీళ్లు లేక రైతులు కనీసం విత్తనాలు కూడా వేసుకోలేని దయనీయ స్థితిలో ఉన్నారు" అని ఆవేదన వ్యక్తం చేశారు.

చేతకాకపోతే వారం రోజులు కేసీఆర్‌కు అప్పగించండి!

కాళేశ్వరం ప్రాజెక్టు సామర్థ్యాన్ని ప్రస్తావిస్తూ కేటీఆర్ ప్రభుత్వానికి ఓ బహిరంగ సవాల్ విసిరారు. "కన్నెపల్లి పంప్‌హౌస్‌లోని మోటార్లను ఆన్ చేస్తే చాలు.. తెలంగాణ మొత్తం మళ్లీ సస్యశ్యామలం అవుతుంది. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ ప్రాజెక్టును ఆ విధంగా అద్భుతంగా డిజైన్ చేశారు. ఈ ప్రభుత్వానికి ప్రాజెక్టు నిర్వహణ చేతకాకపోతే, కేవలం వారం రోజుల పాటు దీనిని కేసీఆర్‌కు అప్పగించండి.. రైతులకు నీరు ఎలా ఇవ్వాలో మేము చూపిస్తాం" అని సవాల్ చేశారు.

నీళ్లివ్వడం ఇష్టం లేకే సముద్రంలోకి వృథా: బీఆర్ఎస్ ఆరోపణలు

రైతులకు సాగునీరు అందిస్తే.. పంట చేతికొచ్చినప్పుడు యూరియా, మద్దతు ధర, బోనస్ వంటివి ఇవ్వాల్సి వస్తుందనే భయంతోనే ముఖ్యమంత్రి కావాలనే నీటిని సముద్రంలోకి వదిలేస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పక్కా రైతు వ్యతిరేక ప్రభుత్వమని, తమ పర్యటనలను అడ్డుకోవడం ద్వారా ప్రభుత్వం తన అసమర్థతను కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తోందని దుయ్యబట్టారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన కాళేశ్వరం నుంచి ఉద్దేశపూర్వకంగా నీటిని వృథా చేస్తున్నారనే నిజాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించడానికే తాము ఈ పర్యటనకు వచ్చినట్లు కేటీఆర్ స్పష్టం చేశారు.

# పట్టాలు దాటుతున్న వారిని ఢీకొట్టిన రైలు

**ఏలూరు**

ఆంధ్రప్రదేశ్‌లోని ఏలూరు జిల్లాలో ఆదివారం తెల్లవారుజామున తీవ్ర విషాదకర సంఘటన చోటుచేసుకుంది. జిల్లాలోని ఉంగుటూరు మండలం, చేబ్రోలు రైల్వేస్టేషన్ సమీపంలో వేగంగా దూసుకొచ్చిన షాలిమార్ ఎక్స్‌ప్రెస్ రైలు పట్టాలు దాటుతున్న ప్రయాణికులను బలంగా ఢీకొట్టింది. ఈ ఘోర ప్రమాదంలో నలుగురు ప్రయాణికులు అక్కడికక్కడే శరీరాలు ఛిన్నభిన్నమై అత్యంత దారుణంగా మరణించారు. మృతుల్లో ముగ్గురు మహిళలు, ఒక యువకుడు ఉన్నట్లు ప్రాథమిక సమాచారం అందుతోంది.రైల్వే పోలీసుల ప్రాథమిక విచారణ ప్రకారం.. ప్రమాదానికి గురైన బాధితులు చేబ్రోలు రైల్వేస్టేషన్ సమీపంలో అజాగ్రత్తగా ట్రాక్ దాటేందుకు ప్రయత్నించినట్లు తెలుస్తోంది. అదే సమయంలో ఒడిశా/పశ్చిమ బెంగాల్ వైపు వెళ్తున్న షాలిమార్ రైలు ఒక్కసారిగా దూసుకురావడంతో, వారు రైలును గమనించేలోపే ఈ ఘోర ప్రమాదం జరిగిపోయింది.

ఘటనా స్థలానికి చేరిన పోలీసులు: ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు రైల్వే అధికారులకు, పోలీసులకు సమాచారం అందించారు. దీంతో ఏలూరు రైల్వే పోలీసులు, స్థానిక లా అండ్ ఆర్డర్ పోలీసులు తక్షణమే ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.

గుర్తింపు లేని మృతదేహాలు: మృతదేహాలు పూర్తిగా క్షతగాత్రమవ్వడంతో మృతుల వివరాలు, వారు ఏ ప్రాంతానికి చెందినవారనే పూర్తి వివరాలు ఇంకా తెలియరాలేదు. పోలీసులు మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

రైల్వే శాఖ అప్రమత్తం..

ఈ ఘోర ప్రమాదం నేపథ్యంలో విజయవాడ-విశాఖపట్నం ప్రధాన రైల్వే లైన్ పరిధిలోని రైళ్ల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా అధికారులు చర్యలు తీసుకున్నారు. అయితే, ప్రయాణికులు రైల్వే ట్రాక్‌లను దాటేటప్పుడు ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను (ఖీూదీ) మాత్రమే ఉపయోగించాలని, ఇలాంటి అజాగ్రత్తలు ప్రాణాలకే ప్రమాదమని రైల్వే పోలీసులు హెచ్చరిస్తున్నారు.

## పిచ్చికుక్క దాడిలో 40మందికి గాయాలు

**అనంతపురం** : రాయదుర్గం పట్టణంలో ఓ పిచ్చికుక్క బీభత్సం సృష్టించింది. శాంతినగర్‌తో పాటు బళ్లారి రోడ్డు, ఓబులాచారి రోడ్డు పరిసర ప్రాంతాల్లో స్వైరవిహారం చేసిన పిచ్చికుక్క దారిన వెళ్లిన వారిపై విచక్షణారహితంగా దాడి చేసింది. ఈ ఘటనలో సుమారు 40 మంది తీవ్రంగా గాయపడినట్లు సమాచారం. కుక్క దాడి చేయడంతో ప్రజలు భయాందోళనకు గురై ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని పరుగులు తీశారు. స్థానికులు అప్రమత్తమై గాయపడిన వారిని వెంటనే రాయదుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. పిచ్చికుక్క దాడితో ఆ ప్రాంతంలో తీవ్ర భయాందోళన నెలకొంది. చిన్నారులు, వృద్ధులు ఇళ్ల నుంచి బయటకు రావడానికి కూడా భయపడుతున్న పరిస్థితి ఏర్పడింది. ఈ ఘటన నేపథ్యంలో పిచ్చి కుక్కల నివారణలో మున్సిపల్ అధికారుల వైఫల్యంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

----------------

# ఆదివాసీల హక్కులు, అభివృద్ధి కోసం కాంగ్రెస్ కట్టుబడి ఉంది

❑ **జిల్లా అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న**

కొత్తగూడెం/జూలై/(జన సంఘర్షణ)
కొత్తగూడెం: డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి తోట దేవి ప్రసన్న ఆధ్వర్యంలో పొంగులేటి సీనన్న కార్యాలయంలో ఆదివాసీ కార్యకర్తల సమావేశం ఘనంగా జరిగింది. డీసీసీ అధ్యక్షురాలు దేవి ప్రసన్న మాట్లాడుతూ... "భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆదివాసీల జిల్లా. మా జిల్లాలో కాంగ్రెస్‌ను బలోపేతం చేయాలంటే ఆదివాసీలను కలుపుకొని పోవాలి. ప్రతి గ్రామంలో వారి సమస్యలైన పోడు భూములు, గిరిజన హాస్టళ్లు, ఆరోగ్యం, విద్య అంశాలపై పోరాడతాం" అని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో ఆదివాసీ గిరిజన విశ్వవిద్యాలయం, గిరిజన భవన్, గురుకులాలు ఏర్పాటు చేస్తున్నాం. గిరిజన ఉత్పత్తులకు గిట్టుబాటు ధర, ఉపాధి అవకాశాలు కల్పించడం మా లక్ష్యం అని అన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ నేషనల్ కోఆర్డినేటర్, ఆదివాసీ విభాగం నాయకురాలు శ్రీమతి కుసుమ ఆలం హాజరై ఆదివాసీలను ఉద్దేశించి మాట్లాడారు. ఆదివాసీలు ఈ దేశానికి మూలవాసులు. వారి జల, జంగల్, జమీన్ హక్కుల పరిరక్షణ కాంగ్రెస్ పార్టీ బాధ్యత. రాజీవ్ గాంధీ హయాంలో పంచాయత్ రాజ్ చట్టం, సోనియా గాంధీ హయాంలో అటవీ హక్కుల చట్టం తెచ్చింది కాంగ్రెస్ మాత్రమే. ఇక్కడి సమస్యలను పై అధికారుల వరకు తీసుకువెళ్లి పరిష్కారం చేసే దిశగా చూస్తానని, తిరిగి రెండు మూడు నెలల్లో ఇక్కడి వచ్చి ప్రతి గ్రామానికి తండాలను స్వయంగా పరిశీలిస్తానని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎం ప్రసాద్ బాబు, జిల్లా కోశాధికారి కోదుమూరి శ్రీనివాస్, జిల్లా అధికార ప్రతినిధి వై శ్రీనివాస్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు చీకటి కార్తీక్, లక్ష్మీదేవి పల్లి మండల ఇంచార్జ్ పునం శ్రీనివాస్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చింతలపూడి రాజశేఖర్



సర్పంచులు తాటి అనిత, అజ్మీర లైలా, బానోతు రాణి, బానోతు జానీ, వజ్జా భాస్కర్, లావుడియా పూర్ణ, వరస నరసింహారావు, పాయం లక్ష్మీనరసు, బాడిషా మోహన్, వజ్జ బక్కయ్య ఎట్టి వెంకటేశ్వర్లు, కొరస శరత్, చంద్రకళ, కృష్ణవేణి, జిల్లాలోని వివిధ మండలాల నుంచి ఆదివాసీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పాపన్నపేటలో ఎమ్మెల్యే డాక్టర్ రోహిత్ రావుకు కాంగ్రెస్ నాయకుల పాలాభిషేకం

❑ **రూ.22.50 కోట్లతో మంజూరైన మంజీరా రోడ్డుపై హర్షం.**

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 5 (జన సంఘర్షణ)
మెదక్ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు కృషి ఫలితంగా కామారెడ్డి జిల్లా, ధర్మారెడ్డి నుండి మెదక్ జిల్లా, పాపన్నపేట మండలం ముద్దాపూర్ వరకు, వెంకంపల్లి మీదుగా పాపన్నపేట వైపు- మంజీరా నదిపై హెచ్ ఎల్ బి ం అప్రోచ్ రోడ్డు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 22.50 కోట్లు నిధులు మంజూరు చేసింది. ఈశుభవార్తతో ఉబ్బితబ్బిబ్బైన పాపన్నపేట మండల నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు, గ్రామ ప్రజలు ఆదివారం ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ రావు చిత్ర పటానికి ఘనంగా పాలాభిషేకం నిర్వహించి, టపాసులు కాల్చి, స్వీట్లు పంచుకుని సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా పాపన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగంపేట నరేందర్ గౌడ్ మాట్లాడుతూ.. వెంకంపల్లి, ముద్దాపూర్ గ్రామ ప్రజలు గత 20 సంవత్సరాలుగా మేము పడుతున్న బాధను అర్థం చేసుకుని మాకు రోడ్డు సౌకర్యం తెప్పించిన మా ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు వెల్లడించారు. మారవాణా సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిన డైనమిక్ లీడర్ మీరేనని కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు పబ్బతి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు నాయకత్వంలోనే మెదక్ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని, ఆయన ఒక ప్రజా నాయకుడుని కొనియాడారు.
ఈకార్యక్రమంలో డిసిసి అధికార ప్రతినిధి శెట్టి శ్రీకాంత్ అప్పా, మాజీ జడ్పీటీసీ ఎల్.మల్లప్ప, కుర్తివాడ, లింగాయి పల్లి సర్పంచ్లు శ్రీధర్, సిద్ధప్ప, నాయకులు పంతులు భూమయ్యా, ఏడు పాయల దేవస్థానం మాజీ చైర్మన్‌లు పార్శి నర్సింలు గుప్తా, కే.వెంకటేశ్వర రెడ్డి, మాజీ ఎంపీటీసీ మౌనిక రాజు నాయక్, మాజీ కో- ఆప్షన్ సభ్యులు





ఎండీ.గౌస్ పాషా, పాపన్నపేట మాజీ ఉపసర్పంచ్ ఎండీ.ఖలీం, నాయకులు దోసనీ సంగమేశ్వర్, ముశెట్టి కిష్టయ్య, సుంకరి శివయ్య, బెస్త శ్రీశైలం, పిరంగి నారాయణ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# నిజాంపేట అభివృద్ధికి బీఆర్ఎస్ కృషి

❑ **పీహెచ్‌సీ ఏర్పాటు చేయాలి.**
❑ **రైతులకు అండగా ఉంటాం.**
❑ **మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి.**

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 5 (జన సంఘర్షణ)
మెదక్ జిల్లా నిజాంపేట మండల అభివృద్ధికి గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే పలు అభివృద్ధి పనులు మంజూరు చేశామని మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మా దేవేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో గ్రామాలు, పల్లెలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాయనిపేర్కొన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చినప్పటికీ వాటి అమలులో విఫలమైందని విమర్శించారు. నిజాంపేట మండలానికి బీఆర్ఎస్ ప్రభుత్వమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ) ఏర్పాటుకు పరిపాలనా అనుమతులు మంజూరు చేసిందని, అయితే ప్రస్తుత ఎమ్మెల్యే దానిని పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని పీహెచ్‌సీని



వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో మంజూరైన అభివృద్ధి పనులకే ప్రస్తుతం శంకుస్థాపనలు చేస్తున్నారని, రైతులు పండించిన మొక్కజొన్నను ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడంతో బీఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన పోరాటం చేస్తోందన్నారు. రామాయంపేట డివిజన్ ఏర్పాటుకు కూడా బీఆర్ఎస్ ప్రభుత్వమే కృషి చేసిందని తెలిపారు. అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న మాజీ సర్పంచ్ గేరిగంటి అనూష భర్త లక్ష్మీనర్సింలు, పార్టీ కార్యకర్తలు పంపరి బెస్త



శంకరయ్యను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ మనోధైర్యాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మండల బీఆర్ఎస్ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు. నాగరాజు, మాజీ ఎంపీపీ బిజ్జ సంపత్, మాజీ కో-ఆప్షన్ సభ్యుడు అబ్దుల్ అజీజ్, సొసైటీ చైర్మన్ బాపు రెడ్డి, మాజీ సర్పంచ్ గేమ్ సింగ్, బీఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షుడు బజార్ రంజిత్ గౌడ్, నాయకులు వెంకటస్వామి గౌడ్, నాయిని లక్ష్మణ్, పున్న వెంకటస్వామి, వెల్దుర్తి శ్రీకాంత్ గౌడ్ బండారి తిరుమల్, నరేందర్ నాయక్, పంపరి శివకుమార్, సుభాష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వధూవరులను ఆశీర్వదించిన మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మ దేవేందర్ రెడ్డి

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 5(జన సంఘర్షణ)
మెదక్ జిల్లా పాపన్నపేట మండలం కుర్తివాడ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు దుర్గయ్య కుమార్తె నిఖిత వివాహం ఆనంద్ తో మండలంలోని అనంత పద్మనాభ స్వామి ఫంక్షన్ హాల్‌లో ఆదివారం ఘనంగా జరిగింది. ఈ వివాహానికి మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మ దేవేందర్ రెడ్డి, మండల నాయకులకు కలిసి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. వీరి వెంట మండల పార్టీ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు కుమ్మరి.జగన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్లు లింగారెడ్డి నరసింహ గౌడ్, నాయకులు వెంకటేశం సెట్, శ్రీనివాస్, రఘు, మన్నె వెంకటేశం, దుర్గా దాస్, మధు తదితరులు ఉన్నారు.



# అడవి పోతే... ఆకలి వస్తుంది



అడవిని నరికితే ఆకలి నిశ్శబ్దంగా
ఊరి దారిని వెతుకుతుందని
మనకు ఇంకా తెలియలేదా?
అడవి అంచున పడిన ఒక్క గొడ్డలి గాయం
కొన్ని రోజుల్లోనే రైతు పొలంలో
వేదనగా మొలుస్తుందని మనసుకు తట్టలేదా?
ఆవాసం కోల్పోయిన మృగం...ఆశ కోల్పోయిన రైతు...
ఇద్దరి కళ్లలోనూ ఒకే మౌన ప్రశ్న-"తప్పెవరిది?"
అడవి లేని జీవి ఆకలి కోసం పొలాన్ని తాకింది.
అది నేరం కాదు... అవసరం.
రాత్రింబవళ్లు కాపాడిన పంట
ఒక్క క్షణంలో అడవికి చేరితే
రైతు గుండె కూడా
నిశ్శబ్దంగా రోదిస్తుంది-అది కూడా తప్పు కాదు.
మరి నిజంగా... తప్పెవరిది?
చెట్లను లెక్కలుగా చూసిన చూపుదా?
అడవిని భూమిగా మాత్రమే కొలిచిన మనసుదా?
లేదా అభివృద్ధి పేరుతో
ప్రాణాల చిరునామాలు చెరిపేసిన మన నిర్ణయాలదా?
అందుకే ఇప్పుడు ఒకే సత్యం మిగులుతుంది.
అడవికి రక్షణ కావాలి. రైతుకు భరోసా కావాలి.
ప్రాణికి తన గూడు కావాలి. మనిషికి తన మానవత్వం కావాలి.
అడవి బతికితే జీవం నిలుస్తుంది. జీవం నిలిస్తే సమతుల్యం పుడుతుంది.
సమతుల్యం పుడితే భూమి మళ్లీ పండుతుంది.
రైతు కన్నీరు మారే రోజు రావాలి.
అప్పుడే అభివృద్ధి అర్థం పొందుతుంది.
లేకపోతే, నరికిన ప్రతి చెట్టు వెనుక
ఒక రోజు మనిషి ఆకలే ప్రతిధ్వనిస్తుంది.

**రచన: మంజుల పత్తిపాటి మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్**
**యాదాద్రి భువనగిరి జిల్లా**
**తెలంగాణ రాష్ట్రం చరవాణి 9347042218**

# సంస్కారం

హైదరాబాద్ సిటీ, కూకట్పల్లి ప్రతినిధి అంజిబాబు, జూలై 05, (జన సంఘర్షణ):



పుట్టుకతో వస్తుంది పెంపకంతో వస్తుంది
పెరిగే వాతావరణంతో వస్తుంది.
కన్న పేగు మలినమా..? తండ్రి కెన్ని తలవొంపులు!
బీజం సంకరమైతే బతుకు అర్ధరహితమవుతుంది
సంకనాకి పోతుంది అటు ఇటు కాని పోక చెక్కలా...!
హేయమైన చర్యలతో పొర్లాడే కురుచ బతుకు
నపుంసక చప్పట్లతో నగుబాటు జీవితం
బతుకుకు అర్థం లేక బతుకంతా బానిసగా
కన్నమహా పాపానికి తల్లికి నిత్యశీల దూషణే,
వాడిచ్చే బహుమానం
వాని మానసిక రోగానికి మాతృకుహర శోధనెంతో
పంది పిల్లలైనా... పందికి ముద్దే కదా..

**- కొండూరి. కోటిబాబు, హైకోర్టు అడ్వకేట్.**
**సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీ, హైదరాబాద్.**

# యూట్యూబ్ ప్రశ్న రావణ్, ప్రముఖ జర్నలిస్టు కెవి రెడ్డిలపై అక్రమ కేసులను ఖండిస్తున్నాం

❑ **సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య.**

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జులై 5(జన సంఘర్షణ)
యూట్యూబర్లు బచ్చలకూరి జోసెఫ్ అలియాస్ ప్రశ్న రావణ్, ప్రముఖ జర్నలిస్టు కె.వి.ఆర్ లపై అక్రమంగా కేసులు నమోదు చేసి అరెస్టు చేయటాన్ని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య ఖండించారు. ఈ మేరకు ఈశ్వరయ్య ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రశ్న యూట్యూబ్ ఛానల్ నిర్వాహకుడు బచ్చలకూరి జోసఫ్ అలియాస్ రావణ్ ను కాకినాడ జిల్లా సర్పవరం పోలీసులు ఒక కేసులో అరెస్టు చేయగా బుధవారం బెయిల్‌పై విడుదలయ్యాడు. వెంటనే మరో కేసు పేరుతో పోలీసులు రావణ్ ను అదుపులోకి తీసుకున్నారు. తదుపరి వైద్య పరీక్షల కోసం ఆసుపత్రికి తీసుకువచ్చిన రావణ్ పై జనసేన కార్యకర్తలు దాడికి దిగటం దుర్మార్గం. అలాగే ప్రముఖ జర్నలిస్టు, డిజిటల్ మీడియా ఛానల్ నిర్వాహకులు కేవీ రెడ్డి తన చానల్లో ఏపీ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ గురించి రాజకీయ విశ్లేషణ చేయటం జరిగింది. ఆ విశ్లేషణపై ఏపీ పోలీసులు కేవీ రెడ్డిని అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం భావ ప్రకటన స్వేచ్ఛపై దాడికి పాల్పడుతున్నది. ప్రశ్నలను లేవనెత్తిన, రాజకీయ విశ్లేషణ చేసిన వారిపై అక్రమంగా కేసులు నమోదు చేసి, అరెస్టులు చేయటం వంటి వేధింపులకు గురి చేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వ, పోలీసు చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం. ప్రశ్నించే వారిపై అక్రమంగా కేసులు నమోదు చేయటాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. ప్రజాతంత్ర వాదులంతా కూటమి ప్రభుత్వ, పోలీసు చర్యలను ఖండించాలని కోరుతున్నాం.



జన సంఘర్షణ

సోమవారం
06 జులై 2026

# సైబర్ నేరాలపై అప్రమత్తతే రక్షణ

- రోజురోజుకు కొత్త తరహా మోసాలు.
- ఏపీకే ఫైల్స్,క్యూఆర్ కోడ్‌లతో ఉచ్చు.
- 1930కు వెంటనే ఫిర్యాదు చేయాలి.
- మెదక్ జిల్లా ఎస్పీ.డి.వి. శ్రీనివాస రావు.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 5 (జన సంఘర్షణ)
సాంకేతిక పరిజ్ఞానం విస్తృతంగా అందుబాటులోకి వస్తున్న నేపథ్యంలో సైబర్ నేరగాళ్లు కొత్త పద్ధతులతో ప్రజలను మోసగిస్తున్నారని, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు సూచించారు. బ్యాంకు అధికారులు, ప్రభుత్వ సంస్థలు, లోన్ కంపెనీల ప్రతినిధులమంటూ ఫోన్ చేసి ఆధార్, బ్యాంకు ఖాతా వివరాలు, ఓటీపీ, యూపీఐ పిన్ వంటి గోప్యమైన సమాచారాన్ని అడిగితే ఎట్టి పరిస్థితుల్లోనూ ఇవ్వవద్దన్నారు. ఇటీవలి కాలంలో ఏపీకే ఫైల్స్ పంపించడం ,క్యూఆర్ కోడ్‌లు స్కాన్ చేయించడం, నకిలీ లోన్ యాప్‌లు, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, ఓఎల్ఎక్స్ వంటి వేదికల ద్వారా మోసాలు పెరుగుతున్నాయని ఎస్పీ తెలిపారు. సోషల్ మీడియా ద్వారా బ్లాక్‌మెయిల్ చేయడం, గిఫ్ట్ హ్యాంపర్లు, కేవైసీ అప్‌డేట్, రివార్డు పాయింట్ల పేరుతో ప్రజల నుంచి డబ్బులు కాజేసే ఘటనలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. తెలియని వ్యక్తులు పంపిన లింకులు, ఫైల్స్ లేదా యాప్‌లను డౌన్‌లోడ్ చేయవద్దని హెచ్చరించారు.బ్యాంకు ఖాతాలకు సంబంధించిన ఓటీపీ,యూపీఐ పిన్, ఏటీఎం కార్డు వివరాలు, సీవీవీ నంబర్, పాస్‌వర్డ్ వంటి వివరాలను ఎవరితోనూ పంచుకోవద్దని ఎస్పీ సూచించారు. అనుమానాస్పద కాల్స్ లేదా సందేశాలు వస్తే వెంటనే వాటిని నిర్లక్ష్యం చేసి సంబంధిత అధికారిక సంస్థను సంప్రదించాలని తెలిపారు. ఆర్థిక సైబర్ మోసానికి గురైన వెంటనే 1930 సైబర్ హెల్ప్‌లైన్‌కు కాల్ చేయాలని లేదా www.cybercrime.gov.inలో ఫిర్యాదు నమోదు చేయాలని ఎస్పీ సూచించారు. మోసం జరిగిన వెంటనే ముఖ్యంగా “గోల్డెన్ అవర్”లో ఫిర్యాదు చేస్తే మోసపోయిన నగదును నిలిపివేసే అవకాశాలు మెరుగ్గా ఉంటాయని తెలిపారు. సైబర్ నేరాల నివారణలో ప్రజల అప్రమత్తత, అవగాహన, సకాలంలో ఫిర్యాదు




చేయడం కీలకమని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి.శ్రీనివాసరావు పేర్కొన్నారు.

# భారతదేశ తొలి ప్రధాని నెహ్రూను కించపరిచేల వాఖ్యలు చెయ్యడం సరికాదు

- మహనీయులను విమర్శలు చెయ్యడం సరికాదు.
- మెదక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 5 (జన సంఘర్షణ)
భారతదేశ తొలి ప్రధాని మంత్రి జవహర్ లాల్ నెహ్రూపై కిచపరించలే వాక్యలు చెయ్యడం సరికాదుని మెదక్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హాఫిదుద్దీన్ ఖండిస్తునట్లు మండిపడ్డారు. ఆదివారం ఐబి అతిధి గృహంలో మీడియాతో మాట్లాడుతూ..దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ సేవలను కించపరిచేలా చేస్తున్న వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ప్రధానమంత్రి నరేంద్ర మోడీని జవహర్‌లాల్ నెహ్రూతో పోల్చడం సరికాదని, ఇద్దరి పాలనా విధానం, పరిస్థితులు, చారిత్రక నేపథ్యం పూర్తిగా భిన్నమని అన్నారు. స్వాతంత్ర్యం అనంతరం దేశం ఆహార కొరత, నిరుద్యోగం, పారిశ్రామిక వెనుకబాటు, మౌలిక వసతుల లేమి వంటి అనేక సవాళ్లను ఎదుర్కొంటున్న సమయంలో దేశ ప్రధానిగా జవహర్‌లాల్ నెహ్రూ అప్పటి పరిస్థితిలను ఎదుర్కొని ప్రజలకు ఇబ్బందులు రాకుండా మంచి పాలన అందిచ్చారని చెప్పారు. వ్యవసాయం పరిశ్రమలు విద్య వేద్యం శాస్త్ర సాంకేతిక రంగాలకు ఆయన బలమైన పునాదులు వేశారని తెలిపారు. భారతదేశ అభివృద్ధికి జవహర్ లాల్ నెహ్రూ దూరదృష్టితో అమలు చేసిన పంచవర్ష ప్రణాళికలు, భారీ సాగునీటి ప్రాజెక్టులు, ప్రభుత్వ రంగ పరిశ్రమలు, ఉన్నత విద్యాసంస్థలు నేటి భారత అభివృద్ధికి మూలస్తంభాలుగా నిలిచాయని స్పష్టం చేశారు.



రాజకీయ విమర్శలు చేసే క్రమంలో దేశ తొలి ప్రధానిపై అవమానకర వ్యాఖ్యలు చేయడం సరికాదని, చూరుకులు వేశారు. రాజకీయ పార్టీలు చరిత్రను, దేశ నాయకుల సేవలను గౌరవించాలని ఆయన సూచించారు.

## మాజీ సర్పంచ్ గోపరి నరసింహులు భార్య లక్ష్మిని పరామర్శించిన కంఠరెడ్డి తిరుపతి రెడ్డి

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జులై 5(జన సంఘర్షణ)
మెదక్ జిల్లా నిజాంపేట్ మండలం నార్లపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గోపరి. నరసింహులు సతీమణి గోపరి. లక్ష్మి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న కంఠరెడ్డి తిరుపతి రెడ్డి ఆదివారం వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, మెరుగైన వైద్యం పొందాలని సూచించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన ఆయన ఆమె త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వీరి వెంట స్థానిక నాయకులు మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కోమటిపల్లి జగదాంబ సేవాలాల్ మహారాజ్ దేవాలయ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ గజవాడ లావణ్య నాగరాజు

- దేవాలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన చైర్మన్.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జులై 5 (జన సంఘర్షణ)



మెదక్ జిల్లా రామాయం పేట మున్సిపాలిటీ పరిధిలో 2వ వార్డ్ కోమటిపల్లి తండాలో నిర్వహించిన జగదాంబ సేవాలాల్ మహా రాజు దేవాలయ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన మున్సిపల్ చైర్మన్ గజవాడ లావణ్య నాగరాజ్ వారు మాట్లాడుతూ.. జగదాంబ అమ్మవారి, సేవాలాల్ మహారాజ్ ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. దేవాలయ ప్రతిష్ట మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన నిర్వాహక కమిటీ సభ్యులను అభినందించి భక్తులందరికీ శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ దేవుని రంజిత్, గుగులోత్ రవి, వైస్ ప్రెసిడెంట్ చింతల యాదగిరి, జిల్లా కార్యదర్శి పొచమ్మల గణేష్, మాజీ పట్టణ అధ్యక్షుడు డాకిస్వామి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతల స్వామి, మట్టి యాదగిరి, శ్రీనివాస్ రెడ్డి, వారితోపాటు యూత్ కాంగ్రెస్ నాయకులు చిలుక విరాట్, నరేష్, సాయి, తేజ, నితిన్ , గౌడ్ సోహెల్ గణేష్ పాల్గొనడం జరిగింది.

## తెలంగాణ విద్యార్థి ఉద్యమకారులతో కేకే కమిటీ సమావేశం

- తెలంగాణ విద్యార్థి ఉద్యమకారుల ఉమ్మడి మెదక్ జిల్లా చైర్మన్ కుమార్ సాగర్, పోలీస్ దేవేందర్.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 5: (జన సంఘర్షణ)
తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి, తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం కేకే కమిటీ తెలంగాణ విద్యార్థి ఉద్యమకారులను గౌరవపూర్వకంగా ఆహ్వానిస్తోంది. ఈ సందర్భంగా తేదీ: 06, సోమవారం, పిడమర్తి రవి గారి అధ్యక్షతన ఉదయం 10:00 గంటలకు అమరవీరుల జ్యోతి ప్రాంగణంలో సమావేశం నిర్వహించబడుతుంది. కావున ఉమ్మడి మెదక్ జిల్లాకు చెందిన తెలంగాణ విద్యార్థి ఉద్యమకారులందరూ తప్పనిసరిగా హాజరై ఈ సమావేశాన్ని విజయవంతం చేయగలరు. తెలంగాణ విద్యార్థి ఉద్యమకారులను గుర్తించిన తెలంగాణ ప్రజా ప్రభుత్వానికి, గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, గౌరవ మంత్రి ధామోదర రాజనర్సింహకి, గౌరవ మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌కి, అలాగే మైనంపల్లి హనుమంతరావుకి తెలంగాణ విద్యార్థి ఉద్యమకారుల తరపున ఉద్యమాభివందనాలు తెలియజేస్తున్నాము.



## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం సర్పంచ్

సింగరేణి ప్రతినిధి: (జన సంఘర్షణ)



అప్పాయిగూడెం పంచాయతీ భిక్య తండాలో అనారోగ్యంతో మృతి చెందిన బాదావత్ రాములు కుటుంబానికి సర్పంచ్ దండు ప్రవీణ్ అండగా నిలిచారు. వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఆదేశాల మేరకు సర్పంచ్ మృతుడి కుటుంబానికి రూ. 5,000 ఆర్థిక సాయం అందజేసి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఆ కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, నాయకులు పాల్గొన్నారు. గత నాలుగేళ్లుగా నిరుపయోగంగా ఉన్న తులస్య తండా శివారులోని స్మశానవాటికను సర్పంచ్ దండు ప్రవీణ్ చొరవతో తిరిగి వినియోగంలోకి తెచ్చారు. ఆదివారం మృతి చెందిన బాదావత్ రాములు దహన సంస్కారాలను ఇక్కడే నిర్వహించారు. స్మశానవాటికలో మౌలిక సదుపాయాలను త్వరలోనే మెరుగుపరుస్తామని సర్పంచ్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. సకాలంలో సాయం అందించి, గ్రామాభివృద్ధిలో చురుగ్గా వ్యవహరిస్తున్న సర్పంచ్ ప్రవీణ్‌ను గ్రామస్తులు అభినందించారు.

## బ్రిడ్జి నిర్మాణం తొందరగా పూర్తి చేయాలి






- ఇబ్బంది పడుతున్న ప్రజలు..

రుద్రూర్/జూలై 5/(జన సంఘర్షణ)
రుద్రూర్ మండలంలో రాయ్కూర్ గ్రామం నుండి బోధన్‌కు వెళ్లి రహదారిపై బ్రిడ్జ్ నిర్మాణం 8 సంవత్సరం నుండి నిలిపియడం జరిగింది. వర్షాకాలంలో ఒక వర్షం పడటంతోనే రాకపోకలు ఇబ్బందులు పడుతున్నారు. అదేవిధంగా బోధన్‌కు వెళ్లే ప్రయాణికులకు రాకపోకులకు చాలా ఇబ్బంది అవుతుంది. కనీసం మొరంతో కూడిన రోడ్డు అయిన నిర్మాణం చేయాలని వాహనదారులు రైతులు రైతులు ఇబ్బంది పడుతున్నారు. కావున తక్షణమే రోడ్డు నిర్మాణం లేక బ్రిడ్జి నిర్మాణం చేయాలని రైతులు ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.

## 22.50 కోట్లతో రహదారి నిర్మాణం

- దశాబ్దాలుగా అలుపెరుగని బాటసారుల్లా మిగిలిపోయిన వైనం.
- ప్రభుత్వాలు మారిన దక్కని ఫలితం.
- యువ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు కృషితో తీరనున్న పాపన్నపేట మండల ప్రజల కష్టాలు.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 5 (జన సంఘర్షణ)
ఎన్నో దశాబ్దాల కలగా మిగిలిన పాపన్నపేట – ధర్మా రెడ్డి రహదారి నేడు ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు కృషితో కార్యరూపం దాల్చనుంది. రోడ్లు,భావనల శాఖ ద్వారా 22.50 కోట్ల రూపాయలు మంజూరు చేయించి, పాపన్నపేట ప్రజల కష్టాన్ని తీర్చటంలో సఫలీకృతులు అయ్యారు. పాపన్నపేట ప్రజలుఎల్లారెడ్డి, బాన్సువాడ వైపు వెళ్ళాలంటే దాదాపు 60 కి.మీ.పైగా ప్రయాణం చేయాల్సిన దుస్థితి ఉండేది.దీనికి ప్రత్యామ్నాయంగా ముద్దాపూర్ నుండి ధర్మా రెడ్డి పేట దిశగా వెంకంపల్లి మీదుగా మంజీరా నది మీదుగా నూతన రహదారికి బాటలు వేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.తద్వారా దాదాపు 30 కి.మీ మేర ప్రయాణం తగ్గే అవకాశం ఉంది. ఈ రహదారి కోసం ఎన్నో దశాబ్దాల నుంచి పాపన్నపేట ప్రజలు కళ్లకు వత్తులు వేసుకొని ఎదురుచూసిన ఫలితం లేకుండా పోయింది. ఎన్నో ప్రభుత్వాలు, పాలకులు మారినా వారి ప్రయాణం అలుపెరుగని బాటసారుల్లా మిగిలిపోక తప్పలేదు. గత ఎన్నికల సందర్భంగా ప్రాంత ప్రజలు మైనంపల్లి రోహిత్ దృష్టికి తీసుకురాగా వారికి సదరు రోడ్డు వేయిస్తానని మాట ఇచ్చి, నేడు ఆ మాటకు అనుగుణంగా ప్రభుత్వం పెద్దలు సంబంధిత శాఖ మాత్రివర్యుల సహకారంతో వారి కల నెరవేర్చిన యువ ఎమ్మెల్యే పట్ల ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, వారికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా మద్దతుతో మరెన్నో అబివృద్ధి కార్యక్రమాలు మెదక్‌లో చేపట్టి మెదక్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలో ప్రథమ స్థానంలో ఉంచేందుకు తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు.



## నూతన దంపతులను ఆశీర్వదించిన మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 5 (జన సంఘర్షణ)
మెదక్ పట్టణంలోని హెచ్ కన్వెన్షన్‌లో ఆదివారం ఔరంగాబాద్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకులు నాగన్న శ్రీనివాస్ గౌడ్, సంతోష్ దంపతుల కుమార్తె నందిని వివాహం నరేష్ గౌడ్‌తో ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి బీఆర్ఎస్ నాయకులతో కలిసి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో సాగాలని శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా జులై 2న పెళ్లి జరిగిన సంతోష్ కుమార్ గౌడ్ నివేదితకు కూడా శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ అరేళ్ల మల్లికార్జున్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, పట్టణ పార్టీ కన్వీనర్, కౌన్సిలర్ మామిళ్ల ఆంజనేయులు, మాజీ కౌన్సిలర్ బీమరి కిషోర్, నాయకులు లింగారెడ్డి, కృష్ణ గౌడ్, ప్రభు రెడ్డి, రమేష్ గౌడ్, వెంక గౌడ్, సంతోష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## ఆరో వార్డులో మంచినీటి బోర్డుకు కొబ్బరికాయ కొట్టి ప్రారంభోత్సవం..

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 5 (జన సంఘర్షణ)
కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు మైనంపల్లి హన్మంతరావు ఆదేశాల మేరకు ఎంఎస్ఎస్ఓ మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ సౌజన్యంతో 6వ వార్డులో ఎండి.సికిందర్ పాషా, మామిడాల ప్రవంతి ఆధ్వర్యంలో పట్టణంలో మంచి నీళ్ల బోర్లకు కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించిన నంగునూరు ఏఎంసి చైర్మన్ దేవులపల్లి యాదగిరి, చిన్నకోడూరు ఏఎంసి చైర్మన్ మహేందర్ యాదవ్, చొప్పదండి చంద్రశేఖర్, సాకి ఆనంద్, ఎండి రియాజ్, ఆలకుంట మహేందర్ ముత్యాల బుచ్చిరెడ్డి, పయ్యావుల ఎల్లం, పద్మశ్రీ. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సిద్దిపేట ప్రజల దాహార్తి తీర్చడానికి హన్మంతరావు సొంత నిధులతో మన 6వ వార్డులో బోర్లు వెహించడం జరుగుతుంది. అందులో భాగంగా ఈ రోజు దూది మల్లారెడ్డి ఫంక్షన్ హాల్ పక్కన ఆంజనేయ స్వామి టెంపుల్ దగ్గర కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా కాలనీ మహిళాలు మైనంపల్లి హన్మంతరావు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. సంతోషం వ్యక్తం చేసి హన్మంతరావుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



## ఉమ్మడి కోటగిరి పోతంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా పి.కృష్ణ ఉపాధ్యక్షులుగా: సైదయ్య







పోతంగల్/జూలై 5/(జన సంఘర్షణ)

కోటగిరి: ఉమ్మడి కోటగిరి పోతంగల్ మండలాల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా పి.కృష్ణ (ఎ6 వెలుగు) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు సాయిబాబా గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రెస్ క్లబ్ సమావేశంలో ప్రెస్ క్లబ్ కార్యవర్గం పదవీకాలం ముగియడంతో పాత కార్యవర్గాన్ని రద్దుచేసి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పుల్కంటి కృష్ణ కుమార్ (ఎ6 వెలుగు), ఉపాధ్యక్షుడిగా పుప్పల సైదయ్య ( తెలంగాణ పత్రిక), ప్రధాన కార్యదర్శిగా బి.సాయిలు (ప్రభ న్యూస్), కోశాధికారిగా గాయక్వాడ్ రాము (జనం సాక్షి), సహాయ కార్యదర్శిగా పి.పెంటయ్య (ఆంధ్ర ప్రభ), ముఖ్య సలహాదారుగా రాజు (అక్షర టుడే),బేగరి రాములు (పోరు న్యూస్), గౌరవ అధ్యక్షులుగా గోగినేని హన్మంత్ రావు ( జ్ఞాన తెలంగాణ), సాయిబాబా గౌడ్ ( భారతి డిజిటల్ న్యూస్) లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు కాసుల శ్రీకాంత్(నవతెలంగాణ), గంగాధర్, ఎడ్డెడి.అనిల్ ( ప్రజావాణి), పబ్బ నవీన్ ( నమస్తే ఇందూరు వార్త)హైమద్ ( ఆజ్ కా తెలంగాణ ),వి.నరేష్ (సమయం), గంట్ల రాజు (మనతెలంగాణ) తదితరులు పాల్గొన్నారు.

## జొన్నలు పూర్తిగా కొనుగోలు చేశాం

◆ మెదక్ ఎమ్మెల్యే డాక్టర్.రోహిత్ రావు వెల్లడి.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జులై 5 (జన సంఘర్షణ)



జొన్నల కొనుగోలు విషయమై బీఆర్ఎస్ రాజకీయం చేస్తోందని, కానీ మార్క్ఫెడ్ ఎండీ రాహుల్ రాజ్ తో మాట్లాడి సమస్యను పరిష్కరిచామని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. బీఆర్ఎస్ గ్రూప్ తగాదాల నేపథ్యం లో రాజకీయ ఉనికి కోసమే రైతులపై కపట ప్రేమ చూపుతున్నారని మండిపడ్డారు. రైతులపై ప్రేమ నటించే వీళ్ళు పదేళ్ల లో జొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. సొంత గ్రామమైన కోనాపురంలో గతంలో జొన్న రైతులను ఎందుకు పట్టించుకోలేదు అని ప్రశ్నించారు. రైతులపై ప్రేమ ఉన్నట్లు ఇప్పుడు మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు, పదేళ్ల పాలనలో జొన్న, మొక్క జొన్న రైతుల కోసం ఒక్క కొనుగోలు కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేయకుండా, ఇప్పుడు రైతుల సంక్షేమం గురించి మాట్లాడడం విడ్డూరంగాఉందన్నారు.ప్రస్తుతం రైతులపై కపట ప్రేమ చూపిస్తూ రాజకీయ లబ్ధి కోసం ప్రయత్నిస్తున్నారు. అసలు కొనుగోలు కేంద్రాల ఏర్పాటు ప్రక్రియపై సరైన అవగాహన లేకుండానే ప్రజలను తప్పుదారి పట్టించే విధంగా తప్పుడు ప్రచారం చేయడం బాధ్యతారాహిత్యమన్నారు. రైతుల సంక్షేమమే తమ ప్రధాన లక్ష్యమని, రైతులను రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవడం సరి కాదని ఎమ్మెల్యే రోహిత్ స్పష్టం చేశారు. 261 మంది రైతుల నుంచి జొన్నలు కొనుగోలు చేశా మన్నారు. మొక్క జొన్న పంటను జిల్లాలోనే మొదటగా విజయవంతంగా పూర్తి చేశామని తెలిపారు.

## జూలై 10 విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని వామపక్ష విద్యార్థి సంఘాల పిలుపు




బోధన్/జూలై 5/( జనసంఘర్షణ)

నిజామాబాద్ జిల్లా బోధన్ మండల కేంద్రంలోని పీఆర్టీయూ భవనంలో శనివారం వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈనెల 10న చేపట్టనున్న రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఏఐపీఎస్‌యూ జిల్లా కార్యదర్శి బోడ అనిల్, పిడిఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు ఆర్. గౌతమ్ కుమార్ మాట్లాడుతూ..రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం బంద్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత ఆరు సంవత్సరాలుగా స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు సుమారు రూ.10,500 కోట్లకు పైగా పెండింగ్‌లో ఉండటంతో లక్షలాది మంది విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు పేర్కొన్నారు. నిధులు విడుదల కాకపోవడంతో విద్యాసంస్థలు సిబ్బందికి జీతాలు చెల్లించలేని పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ప్రభుత్వం జీఓ నెం.7, 8, 9లను తీసుకువచ్చి ప్రజాస్వామ్య హక్కులను అణిచివేస్తోందని విమర్శించారు.

## కాళేశ్వరం ప్రాజెక్టు జలాలను వెంటనే వినియోగంలోకి తీసుకురావాలి

◆ మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి

మోర్తాడ్, /జూలై 5( జన సంఘర్షణ)



వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కాళేశ్వరం ప్రాజెక్టు జలాలను వెంటనే వినియోగంలోకి తీసుకురావాలని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి డిమాండ్ చేశారు. నిజామాబాద్ జిల్లా మోర్తాడ్లో ఆదివారం జరిగిన మీడియా సమావేశంలో బాల్కొండ ఎమ్మెల్యే, మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. ప్రస్తుతం లక్ష క్యూసెక్కుల మేర గోదావరి జలాలు వృథాగా సముద్రంలో కలుస్తున్నాయని, వాటిని ఎత్తిపోసే అవకాశం ఉన్నప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆయన ఆరోపించారు. కన్నెపల్లి, అన్నారం, సుందిళ్ల పంప్ హౌస్లను వెంటనే ఆన్ చేసి నీటిని ఎల్లంపల్లికి తరలించి, అక్కడి నుంచి రివర్స్ పంపింగ్ ద్వారా శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ (ఎస్ఆర్ఎస్ పి)ను నింపాలని ఆయన సూచించారు. ఈ విధంగా చేస్తే నిజామాబాద్, బాల్కొండ సహా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో సాగునీటి సమస్యలు గణనీయంగా తగ్గుతాయని ఆయన అభిప్రాయపడ్డారు. వర్షాలు తగ్గిపోవడంతో ఎస్ఆర్ ఎస్ పి లో నీటి నిల్వలు తీవ్రంగా తగ్గాయని, దీంతో పలు నియోజకవర్గాల్లో రైతులు సాగు పనులు ప్రారంభించలేని పరిస్థితి ఏర్పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే అనేక గ్రామాలు గుత్ప, అలీసాగర్ వంటి ప్రాజెక్టులపై ఆధారపడి జీవిస్తున్నాయని, నీటి కొరత వల్ల రైతులు తీవ్రంగానష్టపోతున్నారని ఆయన అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణాన్ని అప్పటి ప్రభుత్వం కె. చంద్రశేఖర్ రావు హయాంలో చేపట్టారని గుర్తుచేసిన ఆయన, ఇది కేవలం ఒక బ్యారేజ్ కాకుండా అనేక రిజర్వాయర్లు, పంప్ హౌస్లు, కాలువలతో కూడిన భారీ ఎత్తిపోతల వ్యవస్థ అని వివరించారు. అలాంటి వ్యవస్థను ఉపయోగించకుండా నిలిపివేయడం రైతులకు అన్యాయమని ఆయన వ్యాఖ్యానించారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టును రాజకీయ కారణాలతో నిర్లక్ష్యం చేస్తోందని ఆయన ఆరోపించారు. ప్రాజెక్టులో లోపాలున్నాయన్న కారణంతో మొత్తం వ్యవస్థను నిలిపివేయడం సరైంది కాదని పేర్కొన్నారు. పంప్ హౌస్లను తక్షణమే ప్రారంభించి సాగునీరు అందించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ క్షేత్రస్థాయి పరిశీలనకు వెళ్లకుండా పోలీసులు అడ్డుకోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఆయన విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం రైతుల సమస్యలపై దృష్టి పెట్టకుండా రాజకీయ ప్రతిష్టకు ప్రాధాన్యం ఇస్తోందని ఆయన ఆరోపించారు. వెంటనే కన్నెపల్లి సహా అన్ని పంప్ హౌస్లను ప్రారంభించి నీటిని వినియోగంలోకి తేవాలని ఆయన డిమాండ్ చేశారు. అవసరమైతే రైతులతో కలిసి స్వయంగా చర్యలు తీసుకునే స్థాయికి ఉద్యమం తీసుకెళ్తామని ఆయన హెచ్చరించారు. రాష్ట్రంలో సాగునీటి సమస్యలు తీవ్రతరమవుతున్న నేపథ్యంలో కాళేశ్వరం జలాల వినియోగంపై రాజకీయ వివాదం మరింత వేడెక్కుతోంది.

## పాడే మోసిన మాజీ ఎమ్మెల్యే


ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 5 (జన సంఘర్షణ)



మెదక్ జిల్లా హవేలీ ఘనపూర్ మండలం రాయిన్ చెరువు గ్రామానికి చెందిన మోటాడిపల్లి మల్లారెడ్డి మృతి చెందగా ఆదివారం మాజీ ఎమ్మెల్యే పట్లోల శశిధర్ రెడ్డి అంత్యక్రియలో పాల్గొని పాడే మోశారు. మల్లారెడ్డి కుటుంబీకులను ఓదార్చి సంతాపం వ్యక్తం చేశారు. మల్లారెడ్డి మన మధ్యలో లేక పోవడం తీరని లోటు అని మాజీ ఎమ్మెల్యే శశిదర్ రెడ్డి ఆవేదన చెందారు.

## ఇసుక రవాణా చేస్తున్న రెండు బోలెరోలు పట్టివేత

బోధన్/జూలై 5/(జన జన సంఘర్షణ)



సాలూర మండలం మంజీరా నుంచి ఇసుక అక్రమ రవాణా చేస్తున్న రెండు బోలెరోలను రూరల్ పోలీసు అధికారులు పట్టుకున్నారు. హూన్సా నుంచి నిన్న రాత్రి 2గంటల ప్రాంతంలో ఇసుక అక్రమ రవాణా చేస్తున్న రెండు బొలెరోలను పట్టుకున్నట్లు ఎస్సై రాజశేఖర్ తెలిపారు. వాటిని పోలీస్ స్టేషన్కి తరలించారు. ఇసుక అక్రమ రవాణా చేస్తూ పట్టుబడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

## హిందువులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన రైంజర్ల రాజేష్‌పై చర్యలు తీసుకోవాలి

◆ హిందూ సంఘాల ఆధ్వర్యంలో రెంజర్ల రాజేష్ దిష్టిబొమ్మ దహనం


రుద్రూర్,/జూలై5 /(జనసంఘర్షణ)




హిందువులను కించపరిచేలా అసభ్య పదజాలంతో మాట్లాడిన రెంజర్ల రాజేష్‌పై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఆదివారం రుద్రూర్ మండల కేంద్రంలోని చత్రపతి శివాజీ మహారాజ్ చౌక్ వద్ద హిందూ సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. అనంతరం ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. హిందూ సమాజాన్ని అవమానించేలా మాట్లాడిన రాజేష్‌పై పోలీసులు తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్ లో వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో హిందూ సంఘాల నాయకులు గుండూరు ప్రశాంత్ గౌడ్, కుమ్మరి గణేష్, అడప నవీన్, తాటిపాముల హరీష్, పత్తి నవీన్, గణేష్, సంతోష్, యువరాజ్ అప్ప తదితరులు పాల్గొన్నారు.

## జుక్కల్ నియోజకవర్గ శాసనసభ్యులు తోట లక్ష్మీకాంతరావు జన్మదిన వేడుకలకు సాదర ఆహ్వానం

జుక్కల్/జూలై/( జనసంఘర్షణ)



జుక్కల్ నియోజకవర్గ ప్రజల అభిమాన శాసనసభ్యులు తోట లక్ష్మీకాంతరావు వేడుకలు 2026 జూలై 06, సోమవారం నాడు ఉదయం 10:00 గంటలకు మద్నూర్ మండలంలోని మైథిలి ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించబడనున్నాయి. ఈ శుభసందర్భంగా జుక్కల్ నియోజకవర్గంలోని మండల కాంగ్రెస్ అధ్యక్షులు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు, గ్రామ సర్పంచులు, ఉపసర్పంచులు, ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు అందరూ తప్పక హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా మనవి. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో హాజరై, గౌరవనీయ ఎమ్మెల్యే కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ సాదరంగా ఆహ్వానిస్తున్నారు.


వేదిక: మైథిలి ఫంక్షన్ హాల్, మద్నూర్ మండలం


తేదీ: 06-07-2026 (సోమవారం)

సమయం: ఉదయం 10:00 గంటలకు ఏలే మల్లికార్జున్ ఆహ్వానిస్తున్నారు పేర్కొన్నారు

## కరెంట్ షాక్‌తో వ్యక్తి మృతి

ఆర్మూర్/జూలై5/( జనసంఘర్షణ)





ఆర్మూర్ పట్టణంలోని కోటార్మూర్కు చెందిన పన్నీరు శ్రీనివాస్ విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందాడు. ఈ విషాద ఘటన ఆదివారం చోటుచేసుకుంది. శ్రీనివాస్ వ్యవసాయ క్షేత్రంలో బోర్ మోటార్ మరమ్మతు చేసేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్కు గురయ్యారు. ఈ ఘటనలో గాయపడిన శ్రీనివాస్ అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. ఘటన విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసారు పోలీసులు. శ్రీనివాస్ కరెంట్ షాక్ తో మృతి చెందడంతో కుటుంబసభ్యులు, బంధువులు శోకసంద్రంలో మునిగిపోయారు.

జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం | తెలుగు దినపత్రిక
సోమవారం
06 జులై 2026

# అమర జవాన్ బానోత్ అనిల్ కుమార్ కుటుంబానికి అండగా డాక్టర్ బాధావత్ రవి

సింగరేణి ప్రతినిధి: (జన సంఘర్షణ)
సూర్యతండా గ్రామానికి చెందిన, జమ్ము కాశ్మీర్‌లో ఆర్మీ జవాన్‌గా విధులు నిర్వహిస్తూ అమరుడైన బానోత్ అనిల్ కుమార్ కుటుంబాన్ని మిషన్ వాక్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డాక్టర్ బాధావత్ రవి ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, అమర జవాన్ చేసిన త్యాగం దేశం ఎప్పటికీ మరువదని పేర్కొన్నారు.డాక్టర్ బాధావత్ రవి కేవలం ఒక వైద్యుడిగానే కాకుండా, ఆ కుటుంబానికి అండగా నిలిచే అన్నగా స్పందిస్తూ అమర జవాన్ కుటుంబాన్ని పరామర్శించారు. ఆర్మీ జవాన్లపై ఉన్న గౌరవం, మమకారంతో అనిల్ కుమార్ కుటుంబ సభ్యులను ఓదార్చి, ఈ క్లిష్ట సమయంలో తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. అనంతరం అమర జవాన్ అనిల్ కుమార్ భార్య రేణుకను, వారి కుమారుడును, సోదరుడు ప్రసాద్ ను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యం కలగాలని ఆకాంక్షిస్తూ, అనిల్ కుమార్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. దేశ రక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన జవాన్ల సేవలను సమాజం ఎప్పటికీ గౌరవంగా గుర్తుంచుకోవాలని డాక్టర్ బాధావత్ రవి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో



# గాంధీగంజ్‌లో పండ్ల వ్యాపారుల ఆందోళన

◆ వ్యాపారులకు మద్దతు పలికిన మజ్లిస్ పార్టీ

నిజామాబాద్ ప్రతినిధి/జూలై 5/( జనసంఘర్షణ)



నిజామాబాద్ నగరంలోని గాంధీ గంజ్ (గడియారం గంజ్) లో పండ్ల వ్యాపారులు ఆందోళనకు దిగారు. తమను వ్యాపారం సక్రమంగా జరుగకుండా తోపుడు బండ్లను మూత్రశాలల వైపు పెట్టిస్తున్నారని ఆందోళనకు దిగారు. ఆదివారం గంజ్ లో గడియారం స్తంబం ఎదుట నిరసన చేపట్టారు. మార్కెట్ కమిటీ చైర్మన్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. మార్కెట్ యార్డులో డబ్బులు వసూల్ చేస్తూ ఇవ్వని వారిని వేదింపులకు గురి చేస్తున్నారని మజ్లిస్ నాయకులు ఆరోపించారు. గడియారం స్తంబం చుట్టు జరిగే పండ్ల వ్యాపారాన్ని పక్కకు జరిపించడం వల్ల వ్యాపారులు నష్టపోతున్నారని ఎంఐఎం జిల్లా అధ్యక్షులు ఫయాజ్ మండిపడ్డారు.రోజువారిగా పండ్లు అమ్ముకుంటే కానీ పొట్టగడవని తోపుడు బండ్ల వ్యాపారులను మార్కెట్ కమిటీ సెక్యూరిటీ గార్డుల చేత వేదింపులకు గురి చేస్తున్నారని వాపోయారు. సంవత్సరాలుగా గడియారం స్తంబం చుట్టు జరిగే దందాను పక్కకు జరుపడం వల్ల కనీసం తోపుడు బండ్ల అద్దెలు కూడా మిగలడం లేదని అన్నారు. వ్యాపారులకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పించకుండా మార్కెట్ కమిటీ చైర్మన్, పాలకవర్గం ఇష్టారీతిన వ్యవహరిస్తుందని మండిపడ్డారు. తోపుడు బండ్ల వ్యాపారాన్ని అడ్డుకోవడం వెనుక చైర్మన్, పాలకవర్గం ఆర్థిక ప్రయోజనాలు ఆశిస్తున్నారని ఆరోపించారు. ఈ విషయంలో అధికారులు జోక్యం చేసుకుని వ్యాపారులకు న్యాయం చేయాలని కోరారు. ఈ నిరసనలో నగర అధ్యక్షులు షకీల్, కార్పొరేటర్ అమర్, షాబాజ్ తదితరులున్నారు.

# జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని

జుక్కల్/జూలై 5/(జన సంఘర్షణ)
జులై ఆరవ తేదీన జరగనున్న జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని, ఈరోజు బిచ్కుంద మున్సిపాలిటీలో మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి సీమ షెట్కార్ గారు మున్సిపల్ కార్మికులతో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కార్మికులకు యూనిఫార్మ్‌లను పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు.




# త్రాగునీటి సరఫరాలో ప్రజలకు ఇబ్బందులొద్దు

❑ తెలంగాణ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్

కామారెడ్డి జిల్లా బ్యూరో/ జూలై5/ (జన సంఘర్షణ



బాన్సువాడ మున్సిపల్ పరిధిలోని ప్రజలకు త్రాగునీరు అందించడంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్ అన్నారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని కామారెడ్డి జిల్లా బాన్సువాడ మున్సిపాలిటీ పరిధిలోని ఫిల్టర్ బెడ్ను శనివారం అయన పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఫిల్టర్ బెడ్లోకి మురికి నీరు చేరకుండా అవసరమైన చోట వెంటనే మరమ్మతులు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ గోపు గంగాధర్కు సూచించారు. సింగూరు ప్రాజెక్టు నుంచి మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరాలో ఏవైనా అంతరాయాలు ఏర్పడిన సందర్భంలో ప్రత్యామ్నాయంగా ఫిల్టర్ బెడ్ను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. త్రాగునీటి సరఫరాలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, అవసరమైన నిర్వహణ పనులను నిరంతరం చేపట్టాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ ఇంజనీర్ జగదీశ్వర్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది, సంబంధిత అధికారులు గుడాల నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# రెంజర్ల రాజేష్ దిష్టిబొమ్మ దహనం..

నిజామాబాద్ బ్యూరో/జూలై 5/(జన సంఘర్షణ )



హిందువులను కించపరిచేలా అసభ్య పదజాలంతో మాట్లాడిన రెంజర్ల రాజేష్ పై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఆదివారం రుద్రూర్ మండల కేంద్రంలోని శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ చౌక్ వద్ద హిందూ సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. అనంతరం ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. హిందూ సమాజాన్ని అవమానించేలా మాట్లాడిన రాజేష్ పై పోలీసులు తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్ లో వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో హిందూ సంఘాల నాయకులు గుండూరు ప్రశాంత్ గౌడ్, కుమ్మరి గణేష్, అడప నవీన్, తాటిపాముల హరీష్, పత్తి నవీన్, గణేష్, సంతోష్, యువరాజ్ అప్ప తదితరులు పాల్గొన్నారు.


# తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళ వైస్ ప్రెసిడెంట్ చింతల నిర్మల రెడ్డి పాల్గొనారు..

హైదరాబాద్/జూలై 5/(జన సంఘర్షణ)
ఈ రోజు తెలంగాణ ప్రదేశ్ గాంధీ భవన్‌లో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ గారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళ కార్యవర్గ సమావేశంలో ముఖ్య అతిథిగా ఆల్ ఇండియా కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు ఆల్కాలంబ గారు పాల్గొని దిశ నిర్దేశం చేశారు.. ఈ కార్యవర్గ సమావేశం లో సహచర ముఖ్య మహిళ నేతలతో కలిసి లితెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళ వైస్ ప్రెసిడెంట్ చింతల నిర్మల రెడ్డి పాల్గొనారు..లిఈ సందర్భంగా తెలంగాణ లో మహిళ సాధికారత, మహిళ నాయకత్వ బలోపేతం ప్రభుత్వం అందిస్తున్న పథకాలు తదితర ముఖ్య అంశాల పై చర్చించారు..




# మంజీరా నదిపై హై లెవెల్ బ్రిడ్జికి రూ.22.50 కోట్లు

కామారెడ్డి జిల్లా నాగిరెడ్డిపేట/జూలై 5/(జన సంఘర్షణ)
మంజీరా నదిపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.22.50 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే డా.మైనంపల్లి రోహిత్ తెలిపారు. కామారెడ్డి జిల్లా నాగిరెడ్డిపేట మండలం ధర్మారెడ్డి నుంచి పాపన్నపేట మండలం ముద్దాపూర్ వరకు వెంకంపల్లి మీదుగా వంతెన నిర్మించనున్నారు. దీంతో గత 20 ఏళ్లుగా వరదల సమయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు ఊరట లభించనుండగా, 10కిపైగా గ్రామాలకు రాకపోకలు సులభం కానున్నాయి.



# బిగ్ టికెట్' జాక్పాట్.. రూ.65 కోట్లు గెలిచిన మహిళ

ఢిల్లీ/జూలై 5/(జన సంఘర్షణ)
ఢిల్లీకి చెందిన కనికా అరోరా ఖూజు 'బిగ్ టికెట్' లాటరీలో జాక్పాట్ కొట్టారు. ఏకంగా రూ.65 కోట్లు సొంతం చేసుకున్నారు. డబ్బు గెలిచినట్లు కాల్ రాగానే నోట మాటరాలేదని కనిక చెప్పారు. ఈ లాటరీ గురించి యూట్యూబ్ ద్వారా తెలుసుకొని తన భర్తతో కలిసి మూడేళ్లుగా ప్రతి నెల టికెట్ (దాదాపు రూ.11,000) కొంటున్నామన్నారు. ఈసారి తన పేరు మీద టికెట్ తీసుకోగా అదృష్టం వరించిందని తెలిపారు. దీనికి లక్తో పాటు ఓపిక ముఖ్యమన్నారు.




# సింగూర్ ప్రాజెక్టు నుండి తాగునీటి అవసరాల కోసం మంజీరా బ్యారేజ్ కు నీటి విడుదల

జుక్కల్/జూలై 5/(జన సంఘర్షణ)
సింగూర్ ప్రాజెక్టు నుండి తాగునీటి అవసరాల కోసం మంజీరా బ్యారేజ్ కు 0.1 టీఎంసీనీటిని వదలడం జరుగుతుంది . కావున, ఆదివారం ప్రాజెక్టు గేట్ల ద్వారా నీటి విడుదల (347 క్యూసెక్కులు) విడుదల చేశారు. ప్రాజెక్టు దిగువ ప్రాంతాల వారు తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోగలరు నీటిపారుదల శాఖ అధికారులు వెల్లడించారు.



# వర్షిత రెడ్డిని సన్మానించిన మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జులై 5 (జన సంఘర్షణ)
కిక్‌బాక్సింగ్ నేషనల్ ఛాంపియన్‌షిప్ 2026 సంవత్సరములో పోటీలలో పాల్గొని తన ప్రతిభతో మెదక్జిల్లా కీర్తిని చాటిన వర్షిత రెడ్డిని మెదక్ మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్ మాట్లాడుతూ వర్షిత రెడ్డి చిన్న వయసులోనే కఠినమైన కిక్‌బాక్సింగ్ క్రీడలో జాతీయ స్థాయి పోటీలో పాల్గొనడం ఎదగడం గర్వకారణమని అన్నారు. నేషనల్ స్థాయిలో పోటీ పడటం సాధారణ విషయం కాదని, తన అంకితభావం, పట్టుదల మిగిలిన క్రీడాకారులకు ఆదర్శమని కొనియాడారు. క్రీడల్లో రాణించే యువతకు తమవంతు ప్రోత్సాహం ఎల్లప్పుడూ ఉంటుందని, భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయి పోటీలలో కూడా వర్షిత రెడ్డి మరిన్ని విజయాలు సాధించి జిల్లాకు, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పెద్దలు వర్షిత రెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# ఘనంగా గ్రామదేవతలకు ఎడ్ల బండ్ల ఊరేగింపు.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జులై 5 (జన సంఘర్షణ)



మెదక్ పట్టణంలోని నవాబుపేట వీధిలో గల గ్రామ దేవత మాత శ్రీ గట్టమ్మ అమ్మవారికి రైతులు తమ ఎడ్ల బండ్ల ఊరేగింపు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏడాది ఆషాడ మాసంలో రైతులు, ప్రజలు గ్రామ దేవతలకు బండ్ల ఊరేగింపు నిర్వహించి మొక్కులు చెల్లించు కుంటారు. పట్టణంలోని పలు వీధులకు చెందిన భక్తులు, రైతులు తమ ఎడ్ల బండ్లను మామాడి తోరణాలు, కొత్త చీరలు, దేవతా మూర్తుల చిత్ర పటాలతో అందంగా అలంకరించారు. పలు వీృధులకు చెందిన రైతులు, భక్తులు అమ్మవారి ఆలయం చుట్టూ బండ్ల ఊరేగింపు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున వర్షాలు కురిసి సమృద్ధిగా పంటలు పండి ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించేలా కరుణించాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరేష్‌గౌడ్, పట్టణంలోని 14వ వార్డు కౌన్సిలర్ దొంతి లక్ష్మి తదితరులు పాల్గొని బండ్లకు స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారికి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.

# 28.9 కేజీల గంజాయి పట్టుకున్న పోలీసులు..


కొత్తగూడెం/జూలై 5/(జన సంఘర్షణ)
ఉప్పుగుండ్ల ప్రభాకర్ పాల్వంచ పట్టణ పరిధిలోని ప్రియదర్శిని కాలనీకి చెందిన వ్యక్తి ఒరిస్సా రాష్ట్రం కలిమెల నుండి మహబూబాబాద్‌కు ఆటోలో 14,45,000 రూపాయల విలువ కలిగిన 28.9 కేజీల గంజాయి తరలిస్తుండగా పాల్వంచ పట్టణ పరిధిలోని సంజయ్ నగర్ వద్ద వాహన తనిఖీల్లో పట్టుకున్న పట్టణ పోలీసులు.. నిందితుడు వద్దనుండి 34 వేల రూపాయల నగదు ఓ సెల్ ఫోను ఆటో స్వాధీనం.. మరో ఇద్దరు నిందితుల కోసం గాలింపు... కేసు నమోదు చేసి విచారిస్తున్న పట్టణ పోలీసులు పేర్కొన్నారు.



# పెళ్లి పేరుతో కానిస్టేబుల్‌ను మోసం చేసిన యువతి... కేసు నమోదు

ఎల్బీనగర్/జూలై 5/(జన సంఘర్షణ)

ఈ వివరాలు చూస్తే పెళ్లి పేరుతో కానిస్టేబుల్‌ను మోసం చేసింది ఓ యువతి. పెళ్లి చేసుకున్న తర్వాత విడాకుల పేరుతో బెదిరింపులకు దిగింది. విడాకులు ఇవ్వకుంటే తప్పుడు కేసులు పెడతానంటూ బెదిరించింది. దీంతో కానిస్టేబుల్ పోలీసులకు ఫిర్యాదు చేయగా అసలు విషయం వెలుగులోకి వచ్చింది. ఈ వివరాలు చూస్తే.. మంగళగిరిలోని ఎల్ బీ నగర్ కు చెందిన సతీష్ 16వ బెటాలియన్ లో ఏపిఎస్పీ కానిస్టేబుల్. ప్రస్తుతం వైజాగ్ లో విధులు నిర్వర్తిస్తున్నాడు. ఈ ఏడాది జనవరిలో జయశ్రీ పాండా అనే మహిళ సతీష్ కు ఫోన్ చేసింది. డిజిపి కార్యాలయంలో పనుందని సాయం చేయాలని అడిగింది. అయితే తాను అక్కడ పనిచేయడం లేదని సతీష్ ఆమెకు చెప్పాడు. అప్పటి నుండి ఇద్దరి మధ్య పరిచయం ఏర్పడింది. ఈ పరిచయంతో జయ శ్రీ పాండా... సతీష్ ను ట్రాప్ లోకి దించింది. తనకు పెళ్లి కాలేదన్న జయశ్రీ తనకు తల్లిదండ్రుల వద్ద ఆస్తి వస్తుందని నమ్మబలికింది. తనకు ఒక కార్పోరేట్ కంపెనీలో ఉద్యోగం వచ్చిందని నెలకి లక్షన్నర జీతం అని చెప్పింది. ఇద్దరి మధ్య చనువు పెరిగిందని గుర్తించిన జయశ్రీ ఏకంగా పెళ్లి ప్రపోజల్ తీసుకొచ్చింది. అయితే సతీష్ తనకు వివాహం అయిన సంగతి జయశ్రీతో చెప్పాడు. పెళ్లి పేరుతో కానిస్టేబుల్‌ను మోసం చేసింది ఓ యువతి. పెళ్లి చేసుకున్న తర్వాత విడాకుల పేరుతో బెదిరింపులకు దిగింది. విడాకులు ఇవ్వకుంటే తప్పుడు కేసులు పెడతానంటూ బెదిరించింది. దీంతో కానిస్టేబుల్ పోలీసులకు ఫిర్యాదు చేయగా అసలు విషయం వెలుగులోకి వచ్చింది. ఈ వివరాలు చూస్తే.. మంగళగిరిలోని ఎల్ బీ నగర్ కు చెందిన సతీష్ 16వ బెటాలియన్ లో ఏపిఎస్పీ కానిస్టేబుల్. ప్రస్తుతం వైజాగ్ లో విధులు నిర్వర్తిస్తున్నాడు. ఈ ఏడాది జనవరిలో జయశ్రీ పాండా అనే మహిళ సతీష్ కు ఫోన్ చేసింది. డిజిపి కార్యాలయంలో పనుందని సాయం చేయాలని అడిగింది. అయితే తాను అక్కడ పనిచేయడం లేదని సతీష్ ఆమెకు చెప్పాడు. అప్పటి నుండి ఇద్దరి మధ్య పరిచయం ఏర్పడింది. ఈ పరిచయంతో జయ శ్రీ పాండా... సతీష్ ను ట్రాప్ లోకి దించింది. తనకు పెళ్లి కాలేదన్న జయశ్రీ తనకు తల్లిదండ్రుల వద్ద ఆస్తి వస్తుందని నమ్మబలికింది. తనకు ఒక కార్పోరేట్ కంపెనీలో ఉద్యోగం వచ్చిందని నెలకి లక్షన్నర జీతం అని చెప్పింది. ఇద్దరి మధ్య చనువు పెరిగిందని గుర్తించిన జయశ్రీ ఏకంగా పెళ్లి ప్రపోజల్ తీసుకొచ్చింది. అయితే సతీష్ తనకు వివాహం అయిన సంగతి జయశ్రీతో చెప్పాడు. సతీష్ కు వివాహం అయిన సంగతి తెలుసని చెప్పిన జయశ్రీ.... విడాకులు కూడా తీసుకున్న విషయం తెలుసుకున్నానని ఆ తర్వాతే పెళ్లి ప్రపోజల్ తీసుకొచ్చినట్లు తెలిపింది. ఆమె ఒత్తిడితో పెద్దల సమక్షంలో మే 13వ తేదిన ఓ దేవాలయంలో సతీష్.. జయశ్రీని వివాహం చేసుకున్నాడు. నెల రోజుల పాటు ఇద్దరి కలిసి మెలిసి ఉన్నారు. గత నెల పదమూడో తేదిన జయశ్రీ ఇంట్లో ఉన్న 200 గ్రాముల బంగారు ఆభరణాలు, నగదు తీసుకొని వెళ్లిపోయింది. జయశ్రీ వెళ్లి తిరిగి రాకపోవడంతో ఎక్కడకు వెళ్లావంటూ సతీష్



ప్రశ్నించాడు. అదే విధంగా బంగారం, డబ్బు ఎక్కడా అని కూడా ఆరా తీశాడు. తానే తీసుకెళ్లానని చెప్పిన జయ శ్రీ తన అత్తయ్య ఇంట్లో ఉన్నానని చెప్పుకొచ్చింది. కొద్దీ రోజుల చూసిన తర్వాత కూడా జయ శ్రీ తిరిగి రాకపోవడంతో అనుమానం వచ్చిన సతీష్ ఆమెను ఫోన్లో సంప్రదించాడు. అయితే తాను తన అన్నయ్య వద్ద పలాసలో ఉన్నానని...తనకు విడాకులు కావాలని చెప్పింది. పెద్దల సమక్షంలో నగదు ఇచ్చి విడాకులు తీసుకోవాలని లేదంటే తప్పుడు కేసులు పెడతానంటూ బెదిరించింది. దీంతో అనుమానం వచ్చిన సతీష్ మంగళగిరి పోలీసులను ఆశ్రయించాడు. పోలీసులకు తనిచ్చిన ఫిర్యాదులో జయ శ్రీ చేసిన మోసం చేసిందని తనకు న్యాయం చేయాలని వేడుకున్నాడు. సతీష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన మంగళగిరి పట్టణ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ఆకంగారు వెనుక కథేంటి? బాలిక అంత్యక్రియల తర్వాత బయటపడ్డ షాకింగ్ ట్విస్ట్..!

కృష్ణా/జూలై 5/(జన సంఘర్షణ)

కృష్ణా జిల్లా ఉంగుటూరు మండలంలో ఒక విద్యార్థిని మృతి తీవ్ర కలకలం రేపుతోంది. తొలుత సాధారణ మరణంగా భావించి అంత్యక్రియలు పూర్తి చేసినప్పటికీ, నాలుగు రోజుల తర్వాత తల్లిదండ్రులకు వచ్చిన అనుమానాలతో పోలీసులు మృతదేహాన్ని మళ్లీ బయటకు తీశారు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉంగుటూరు మండలం వేంపాడు గ్రామానికి చెందిన ఒక బాలిక 9వ తరగతి చదువుతోంది. ఈ నెల 26న ఇంట్లో ఎవరూ లేని సమయంలో సదరు విద్యార్థిని ఉరి వేసుకుని అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. తీవ్ర దిగ్భ్రాంతికి లోనైన తల్లిదండ్రులు, బంధువులు అదే రోజు సాంప్రదాయబద్ధంగా విద్యార్థిని మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించి, గ్రామ స్మశాన వాటికలో ఖననం చేశారు.అయితే, అంత్యక్రియలు ముగిసిన నాలుగు రోజుల తర్వాత కుమార్తె మృతిపై తల్లిదండ్రులకు పలు అనుమానాలు వ్యక్తమయ్యాయి. ఇది ఆత్మహత్య కాదని, దీని వెనుక ఏదో జరిగి ఉంటుందని అనుమానిస్తూ వారు ఉంగుటూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ క్రమంలోనే ఉంగుటూరు తాసిల్దార్ విమల, గన్నవరం సీఐ శివ ప్రసాద్ సమక్షంలో శనివారం విద్యార్థిని మృతదేహాన్ని స్మశాన వాటిక నుండి బయటకు వెలికితీశారు. అనంతరం అక్కడే ప్రత్యేక వైద్యుల బృందం పర్యవేక్షణలో మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించారు. పోస్టుమార్టం నివేదిక వచ్చిన తర్వాతే



బాలిక మృతికి గల అసలు కారణాలు వెల్లడవుతాయని అధికారులు తెలిపారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర సంచలనంగా మారింది.

# జూదంపై పోలీసుల ఉక్కుపాదం ఐదుగురు పట్టివేత..

కామారెడ్డి ప్రతినిధి /ఎల్లారెడ్డి/, జూలై5/(జన సంఘర్షణ)

జూదం నిర్వహిస్తున్న వారిపై ఎల్లారెడ్డి పోలీసులు దాడి చేసి ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.21,350 నగదు, ఐదు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం రాత్రి విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్ఐఐ ఆధ్వర్యంలో ప్రత్యేక దాడి నిర్వహించారు. ఈ దాడిలో అక్రమంగా జూదం (గేమింగ్) ఆడుతున్న ఐదుగురిని పట్టుకుని, వారి వద్ద ఉన్న నగదు, మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై సంబంధిత చట్టాల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ మాట్లాడుతూ.. జూదం కేవలం చట్టవిరుద్ధమైన చర్య మాత్రమే కాకుండా కుటుంబాలు, వ్యక్తుల భవిష్యత్తును నాశనం చేసే ప్రమాదకర వ్యసనమని అన్నారు. సులభంగా డబ్బు సంపాదించాలనే ఆశతో జూదానికి అలవాటు పడిన వారు చివరకు ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ కలహాలు, మానసిక ఒత్తిళ్లకు గురవుతున్నారని పేర్కొన్నారు. యువత తమ సమయాన్ని విద్య, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, క్రీడలు, సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలపై వెచ్చించాలని సూచించారు. చట్టవిరుద్ధ మార్గాలు శాశ్వత విజయాన్ని ఇవ్వవని, నిజాయితీ, కృషి, క్రమశిక్షణ మాత్రమే జీవితంలో ఉన్నత స్థాయికి తీసుకెళ్తాయని ఎస్పీ అన్నారు. జూదం, గేమింగ్ వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాల్లో పాల్గొనడం నేరమని, ఇటువంటి ఘటనలపై సమాచారం




తెలిసిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్కు లేదా డయల్ 100కు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# "డీజీపీ ఆఫీస్ డీఎస్పీ ఇంట్లో ఏసీబీ కలకలం..

❑ భారీగా బంగారం, వెండి, విదేశీ మద్యం సీజ్!

హైదరాబాద్/జులై 5/(జన సంఘర్షణ)

హైదరాబాద్ మహానగరంలో అవినీతి నిరోధక శాఖ అధికారులు మరోసారి భారీ సోదాలతో విరుచుకుపడ్డారు. తెలంగాణ డీజీపీ కార్యాలయంలోని కంప్యూటర్స్ విభాగంలో డీఎస్పీగా విధులు నిర్వహిస్తున్న భీమ్ రెడ్డి లక్ష్యంగా ఈ దాడులు జరిగాయి. ఆయన ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నారనే నమ్మదగిన సమాచారం, ఫిర్యాదుల నేపథ్యంలో ఏసీబీ అధికారులు ఏకకాలంలో రంగంలోకి దిగారు.హైదరాబాద్ నగరంలోని తారామతి బారామతి ప్రాంతంలో ఉన్న భీమ్ రెడ్డి లగ్జరీ విల్లాతో పాటు, ఆయనకు సంబంధించిన సన్నిహితులు, బంధువుల ఇళ్లే లక్ష్యంగా సుమారు పది ప్రాంతాల్లో ఈ సోదాలు కొనసాగుతున్నాయి. గురువారం (జూలై 02) ఉదయం నుంచే ప్రత్యేక బృందాలు ఈ తనిఖీల్లో పాల్గొన్నాయి.ఇప్పటివరకు జరిగిన సోదాల్లో భీమ్ రెడ్డి నివాసం నుండి భారీగా అక్రమ ఆస్తులను అధికారులు గుర్తించారు. ఆయన ఇంట్లో పెద్ద ఎత్తున బంగారు, వెండి ఆభరణాలతో పాటు వెండి బిందెలను కూడా ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వీటితో పాటు నిబంధనలకు విరుద్ధంగా ఇంట్లో నిల్వ ఉంచిన భారీ మొత్తంలో విదేశీ మద్యం బాటిళ్లను సైతం అధికారులు కనుగొన్నారు. పలు కీలకమైన ల్యాండ్ డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్న అధికారులు, వాటి విలువను లెక్కగట్టే పనిలో పడ్డారు. సోదాలు ఇంకా కొనసాగుతుండటంతో, భీమ్ రెడ్డి అక్రమాస్తుల విలువ మరిన్ని కోట్ల రూపాయల్లో తేలే అవకాశం ఉందని ఏసీబీ వర్గాలు వెల్లడించాయి. ఈ ఘటన పోలీస్ శాఖలో తీవ్ర కలకలం రేపుతోంది.



# తాటిచెట్టుకు మెట్లు కట్టాడు!

తమిళనాడు/జూలై 5/(జన సంఘర్షణ)



బుర్రకో బుద్ధి.. జిహ్వాకో రుచి అంటుంటారు. తమిళనాడులోని తూత్తుకూడికి చెందిన ఓ వ్యక్తికి వచ్చిన ఆలోచన నావీలో వైరల్ అవుతోంది. వినూత్నంగా ఆయన తాటిచెట్టుకు మెట్లు కట్టడం చూసి అటుగా వెళ్లేవారు ఆశ్చర్యపోతున్నారు. తన ఇంటి నుంచి నేరుగా తాటిచెట్టు ఎక్కే విధంగా వాటిని ఏర్పాటు చేశారు. అందుకు రూ.60,000 ఖర్చు చేశారు. ఈ చెట్టు నుంచి 'నీరా' సేకరించడం ద్వారా తనకు బాగానే ఆదాయం వస్తోందని ఆయన చెబుతున్నారు.

## పలు ప్రాంతాల్లో పేరుకుపోయిన చెత్తను మున్సిపల్ సిబ్బంది ప్రత్యేక చర్యలు చేపట్టి తొలగించారు

బాన్సువాడ/జూలై 5/(జన సంఘర్షణ)






బాన్సువాడ పట్టణంలో ఇటీవల కురిసిన వర్షాల కారణంగా పలు ప్రాంతాల్లో పేరుకు పోయిన చెత్తను మున్సిపల్ సిబ్బంది ప్రత్యేక చర్యలు చేపట్టి తొలగించారు. మున్సిపల్ కార్మికులు, జేసీబీ యంత్రాల సహాయంతో చేపట్టిన ఈ పారిశుధ్య కార్యక్రమంలో నాతో పాటు, మున్సిపల్ కమిషనర్ గంగాధర్, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు మన్సూర్, పాల్గొన్నారు. చెత్తను పూర్తిస్థాయిలో తొలగించారు. ఈ సందర్భంగా అధికారులు పట్టణ ప్రజలు పరిశుభ్రతను పాటించాలని, చెత్తను రోడ్లపై వేయకుండా మున్సిపాలిటీ ఏర్పాటు చేసిన చెత్త సేకరణ వ్యవస్థను వినియోగించాలని సూచించారు. వర్షాకాలంలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మున్సిపాలిట ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కాసుల రోహిత్, యూత్ అధ్యక్షులు, మన్సూర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో ఏఎస్పై వీరంగం..

❑ ల్యాబ్ అసిస్టెంట్‌పై దాడి

విజయనగరం జిల్లా/జూలై 5/(జన సంఘర్షణ)




విజయనగరం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో శుక్రవారం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఏఆర్ ఏఎస్పై సోమేశ్వరరావుకి, ఆసుపత్రి ల్యాబ్ అసిస్టెంట్ భాగ్యరావుకి మధ్య పార్కింగ్ విషయంలో స్వల్ప వివాదం చోటుచేసుకుంది. అది కాస్తా ముదిరి సోమేశ్వరరావు ల్యాబ్ అసిస్టెంట్ పై దాడికి దిగాడు. ఆ సమయంలో అడ్డుకునేందుకు ప్రయత్నించిన వైద్యులపైనా సోమేశ్వరరావు దురుసుగా ప్రవర్తించాడు. వివాదం సమయంలో ఏఎస్పై సోమేశ్వరరావు తనను ఎవరూ ఏమీ చేయలేరని, తాను పోలీసు అధికారినని చెబుతూ ఆసుపత్రి సిబ్బందిని బెదిరించినట్లు సిబ్బంది చెప్తున్నారు. ఈ ఘటనతో ఆసుపత్రిలో కొంతసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. వైద్యులు,సిబ్బంది వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించగా,పోలీసులు ఆసుపత్రికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు.పోలీసులకు వైద్యులు ఫిర్యాదు. ఈ ఘటన అనంతరం వైద్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అలాగే ఏఎస్పై మద్యం సేవించి ఉన్నారనే అనుమానంతో ఆయనకు ఆల్కహాల్ పరీక్ష నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని జిల్లా పోలీసు ఉన్నతాధికారుల దృష్టికి కూడా తీసుకెళ్లారు. పోలీసులు సోమేశ్వరరావును అదుపులోకి తీసుకుని ఘటనపై విచారణ ప్రారంభించారు. అయితే సోమేశ్వరరావు మాత్రం తానేమీ తప్పు చేయలేదని, ఎవరి పై దాడికి పాల్పడలేదని చెప్తున్నాడు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు, దాడికి దారితీసిన కారణాలపై పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందిపై దాడిజరగడం తీవ్ర ఆందోళన కలిగించే విషయమని వైద్యులు పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ ఘటన జిల్లాలో చర్చనీయాంశంగా మారింది.

జన సంఘర్షణ
సోమవారం
06 జులై 2026

# రాజమౌళికి అరుదైన గౌరవం

**వాల్ ఆఫ్ ఫిల్మ్ మేకర్స్'లో చోటు**



తెలుగు సినిమా గ్లోబల్ స్థాయికి వెళ్ళిన దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళికి ఫ్రాన్స్ లో మరొక అరుదైన గౌరవం దక్కింది. ఫ్రాన్స్ లోని లూమియర్ ఇన్స్టిట్యూట్, దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళిని ప్రత్యేకంగా సత్కరించింది. అక్కడి 'వాల్ ఆఫ్ ఫిల్మ్ మేకర్స్' పై ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న ప్రముఖ దర్శకుల పేర్లు ఉన్నాయి. ఇప్పుడు రాజమౌళి పేరు కూడా ఆ జాబితాలో చేరింది. ఈ ప్రోగ్రామ్ లో రాజమౌళి తెరకెక్కించిన 'ఈగ', 'ఆర్ఆర్ఆర్' సినిమాలను ప్రదర్శించారు. 2012 లో విడుదలైన 'ఈగ', చిన్న కాన్సెప్ట్ ను కొత్తగా చూపించిన సినిమాగా గుర్తింపు పొందింది. ఇక 'ఆర్ఆర్ఆర్' ప్రపంచవ్యాప్తంగా విడుదలై పలు అంతర్జాతీయ అవార్డులు అందుకోవడంతో పాటు, భారతీయ సినిమాపై విదేశీ ప్రేక్షకుల దృష్టిని మరింత ఆకర్షించింది. ఇటీవలే పారిస్ లోని 'సినీమాథెక్ ఫ్రాంకైస్' థియేటర్ లో రాజమౌళి పేరుతో శాశ్వత సీటును కేటాయించగా, ఇప్పుడు లూమియర్ ఇన్స్టిట్యూట్ జక్కన్న చిత్రాలతో ప్రత్యేక రెట్రోస్పెక్టివ్ ను నిర్వహిస్తుంది. 'బాహుబలి', 'ఈగ', 'ఆర్ఆర్ఆర్' లాంటి చిత్రాలను ప్రదర్శిస్తూ, భారతీయ సినిమాలపై అంతర్జాతీయ ప్రేక్షకుల్లో ఆసక్తి ఎలా పెరుగుతోందో ఈ కార్యక్రమం మరోసారి చూపిస్తుంది.

## శరవేగంగా ప్రభాస్ స్పిరిట్ షూటింగ్

**నగర శివారులో జెట్ స్పీడ్‌తో చిత్రీకరణ**





రెబల్ స్టార్ ప్రభాస్, సెన్సేషనల్ దర్శకుడు సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న మోస్ట్ అవైటెడ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'స్పిరిట్' షూటింగ్ శరవేగంగా కొనసాగుతోంది. భారీ అంచనాల మధ్య రూపొందుతున్న ఈ చిత్రానికి సంబంధించిన తాజా అప్‌డేట్ అభిమానుల్లో మరింత ఆసక్తిని పెంచుతోంది. ప్రస్తుతం హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో చిత్రీకరణ జెట్ స్పీడ్‌లో సాగుతుండగా.. చిత్ర బృందం ఎలాంటి విరామం లేకుండా వరుస షెడ్యూళ్లతో దూసుకెళుతోంది. స్పిరిట్ షూటింగ్‌లో ఇప్పటికే దాదాపు 70 శాతం పూర్తయినట్లు, కేవలం 30 శాతం చిత్రీకరణ మాత్రమే మిగిలి ఉన్నట్లు తెలుస్తోంది. ఈ సినిమా కోసం ప్రభాస్ కూడా పూర్తిస్థాయిలో సమయం కేటాయిస్తూ.. ప్రతి యాక్షన్ సన్నివేశాన్ని డూప్ లేకుండా స్వయంగా చేస్తున్నారని సమాచారం. యాక్షన్ సీక్వెన్స్‌లలో ప్రభాస్ అంకితభావం చిత్ర యూనిట్‌ను కూడా ఆకట్టుకుంటోందని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఇక దర్శకుడు సందీప్ రెడ్డి వంగా పనితీరు గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ప్రీ-ప్రొడక్షన్ దశలోనే ప్రతి సన్నివేశాన్ని, షూటింగ్ షెడ్యూల్‌ను పక్కాగా సిద్ధం చేసుకునే ఆయన.. సెట్స్‌పైకి వెళ్లిన తర్వాత మాత్రం శరవేగంగా చిత్రీకరణ పూర్తి చేసే దర్శకుడిగా పేరొందాడు. 'స్పిరిట్' విషయంలోనూ అదే వ్యూహాన్ని అమలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ముందస్తు ప్రణాళిక కారణంగానే షూటింగ్ ఎలాంటి ఆటంకాలు లేకుండా వేగంగా కొనసాగుతోందని సమాచారం.

# ప్యారడైజ్ మూవీపై నాని ఫోకస్

**కొత్త చిత్రాలకు డేట్లు కుదరక నో**

నేచురల్ స్టార్ నాని హీరోగా, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల తెరకెక్కిస్తున్న భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ ది ప్యారడైజ్ పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. 'దసరా' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత ఈ ఇద్దరి కాంబినేషన్‌లో వస్తున్న రెండో చిత్రం కావడంతో ప్రేక్షకుల్లో ఆసక్తి మరింత పెరిగింది. ఎస్ఎల్‌వీ సినిమాస్ బ్యానర్‌పై నిర్మాత సుధాకర్ చెరుకూరి భారీ బ్జడెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో నాని 'జడల్' అనే పూర్తి స్థాయి మాస్ పాత్రలో కనిపించనున్నారు. ఆయనకు జోడీగా కయాదు లోహర్
'సుబ్బలక్ష్మి' పాత్రలో నటిస్తోంది. విలక్షణ నటుడు మోహన్ బాబు ప్రధాన ప్రతినాయకుడిగా కనిపించనుండగా, సోనాలి కులకర్ణి, రాఘవ్ జుయల్, సంపూర్ణేశ్ బాబు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తుండగా, జీకే విష్ణు సినిమాటోగ్రఫీ, నవీన్ నూలి ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. మొదట ఈ సినిమాను ఆగస్టు 21న విడుదల చేయాలని భావించినప్పటికీ, నిర్మాణ పనులు ఆలస్యం కావడంతో విడుదల తేదీ సెప్టెంబర్ 25కు మారే అవకాశాలు ఉన్నట్లు సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ది ప్యారడైజ్'పై పూర్తి దృష్టి పెట్టిన నాని, ఇతర సినిమాలను తాత్కాలికంగా పక్కన పెట్టినట్లు తెలుస్తోంది. షూటింగ్ ఆలస్యం కావడం వల్ల ఆయన రెండు ప్రతిష్టాత్మక ప్రాజెక్టులను వదులుకోవాల్సి వచ్చినట్లు సమాచారం. మొదటిది, 'హాయ్ నాన్న' దర్శకుడు శౌర్యువ్ సిద్ధం చేసిన కొత్త సినిమా. కథ నచ్చినా డేట్స్ అందుబాటులో లేకపోవడంతో, ఆ ప్రాజెక్ట్‌ను వేరే హీరోతో ముందుకు తీసుకెళ్లాలని నాని సూచించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆ కథ విజయ్ దేవరకొండ వద్దకు వెళ్లినట్లు ప్రచారం జరుగుతోంది. ఇక రెండోది, 'జై భీమ్' దర్శకుడు టీజే జ్ఞానవేల్ రూపొందించాలనుకున్న చిత్రం. కథపై నానికి మంచి అభిప్రాయం ఉన్నప్పటికీ, డేట్స్ సర్దుబాటు కాకపోవడంతో ఈ కాంబినేషన్ కార్యరూపం దాల్చలేదని తెలుస్తోంది. ప్రస్తుతం జ్ఞానవేల్ హీరో సూర్యతో తన తదుపరి చిత్రాన్ని రూపొందిస్తున్నారు. 'ది ప్యారడైజ్' పూర్తయిన తర్వాత దర్శకుడు సుజీత్‌తో కలిసి 'బ్లడీ రోమియో' అనే సినిమా చేయాలని నాని భావిస్తున్నట్లు ఇండస్ట్రీలో టాక్ వినిపిస్తోంది. అయితే సుజీత్ ప్రస్తుతం పవన్ కళ్యాణ్‌తో 'ఓజీ-2' ప్రాజెక్ట్‌పైనా దృష్టి పెట్టడంతో, నాని-సుజీత్ సినిమా ఎప్పుడు ప్రారంభమవుతుందన్నది ఆసక్తికరంగా మారింది.నిర్మాతపై అదనపు ఆర్థిక భారం పడకుండా ఉండాలనే ఉద్దేశంతో నాని తన తదుపరి కమిట్‌మెంట్లను వాయిదా




వేసి, 'ది ప్యారడైజ్'ను పూర్తి చేయడంపైనే పూర్తి దృష్టి సారించినట్లు సమాచారం.

# నేనూ కాస్టింగ్ కౌచ్ ఎదుర్కొన్నా

**నటి పరిణీత బోర్తకుర్ వెల్లడి**

సినీ ఇండస్ట్రీలో కాస్టింగ్ కౌచ్‌పై ఎన్నో ఆరోపణలు వస్తూనే ఉన్నాయి. చాలామంది భయంతో బయటకు చెప్పకుండా మౌనం పాటిస్తుంటే, కొంతమంది మాత్రం సమయం వచ్చినప్పుడు తాము ఎదుర్కొన్న చేదు అనుభవాలను ధైర్యంగా పంచుకుంటున్నారు. తాజాగా ప్రముఖ నటి పరిణీత బోర్తకుర్ కూడా తన కెరీర్ ప్రారంభంలో ఎదురైన ఒక షాకింగ్ సంఘటనను బయటపెట్టడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. తాజాగా ఒక ఇంటర్వ్యూలో పరిణీత బోర్తకుర్ సౌత్ సినీ ఇండస్ట్రీలో తనకు ఎదురైన అనుభవాన్ని గుర్తు చేసుకున్నారు. సినీ రంగంలో చేదు అనుభవాలు తాను కూడా ఎదుర్కొన్నానని ఆమె స్పష్టం చేశారు. అయితే ఈ పరిశ్రమలో ఒక మంచి విషయం కూడా ఉందని, ఒక వ్యక్తి అనుమతి లేకుండా ఎవరూ ఏమీ చేయలేరని చెప్పారు. ఇలాంటి పరిస్థితుల్లో మన ప్రవర్తన కూడా కీలకంగా ఉంటుందని ఆమె అభిప్రాయపడ్డారు. తన కెరీర్ ప్రారంభ దశలో ఒక దక్షిణాది సినిమా కోసం తన ఫొటోలు షార్ట్‌లిస్ట్ అయ్యాయని సమాచారం వచ్చిందని పరిణీత చెప్పారు. ఆ తర్వాత ఆఫీస్‌కు వెళ్లగా అక్కడ మరికొందరు అభ్యర్థులు కూడా ఉన్నారని తెలిపారు. కొంతసేపటి తర్వాత తననే హీరోయిన్‌గా ఎంపిక చేశామని చెప్పి ఒప్పందంపై సంతకం చేయాలని కోరారని వివరించారు. ఆ సమయంలో అంతా సాధారణంగానే అనిపించిందని, సినిమా అవకాశం రావడంతో ఆనందపడ్డానని గుర్తు చేసుకున్నారు. అయితే ఆ తర్వాత జరిగిన సంఘటన మాత్రం తన జీవితంలో ఎప్పటికీ మరిచిపోలేనిదని ఆమె చెప్పారు. మొదట తన శరీర
కదలికలు తెలుసుకోవాలని దర్శకుడు చెప్పడంతో డ్యాన్స్‌కు సంబంధించిన విషయమే మాట్లాడుతున్నారని భావించానని తెలిపారు. కానీ వెంటనే మన ఇద్దరి మధ్య శారీరక సంబంధం ఉండాలని కోరుకుంటున్నానని అతను చెప్పడంతో ఒక్కసారిగా షాక్‌కు గురయ్యానన్నారు. అప్పటికి తన వయసు కేవలం 21 ఏళ్లు మాత్రమేనని, భయంతో గుండె వేగంగా కొట్టుకోవడం మొదలైందని చెప్పారు. వెంటనే అక్కడి నుంచి లేచి నిలబడి తాను ఆ సినిమా చేయనని చెప్పి బయటకు వచ్చేశానని వెల్లడించారు.
ఆ సంఘటన తర్వాత వెంటనే తన తండ్రికి ఫోన్ చేసి



Printed, published and owned by Rachamallu Madhavi Printed at Kranthi Printing Press, 42/603/1/1-a, Mj Colony, Street no 5, Mjcolony, Moulali Secundrabad, and Published from h.no: 10-10-117/150, Nayi brahmana colony, Neerugonda Hanuman road, Nagaram Nizamabad (m&d) 503001, Telangana, Editor : Rachamallu Madhavi.
RNI Reg No :tel/2024/89323, Cell 6305026524, Email:janasangarshana@gmail.co